Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, ఫిబ్రవరి 8, 2025 | సంపుటి - 20 | సంచిక 133 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మళ్లీ దూకుడు పెంచిన హైడ్రా

**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది.**



హైదరాబాద్ : కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న

2లో

## సమస్యలపై నేరుగా
# తన వద్దకే రావాలి
## ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



**తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. దీంతో, తాజా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. గీత దాటవద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సూచించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవులు.. పీసీసీ కార్యవర్గం పై చర్చించనున్నారు. ఇదే సమయంలో రేవంత్ కేబినెట్ లో మరో డిప్యూటీ సీఎం పదవి బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన పైన ఆసక్తి కర చర్చ మొదలైంది.**

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో కొందరు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దీంతో, ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశం కావాలని రేవంత్ నిర్ణయించారు. అందులో ముందుగా సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. తాను చెప్పదలచుకున్నది స్పష్టం చేసారు. కొందరు ఎమ్మెల్యేలు తమ వాదన వినిపించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కుల గణన నివేదిక.. తాజాగా అసెంబ్లీ తీర్మానాల గురించి పార్టీ అధి నాయకత్వానికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు గురించి వివరించనున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త నిర్ణయాల దిశగా కాంగ్రెస్ నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే పీసీసీ చీఫ్ పదవి బీసీ వర్గానికి ఇవ్వగా, తాజాగా డిప్యూటీ సీఎం పదవి సైతం బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది.

మిగతా 2లో

## ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ
### నామినేటెడ్ పోస్టుల భర్తీపైన కసరత్తు

హైదరాబాద్ : ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్దమైంది. మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి

2

## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం
### 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన

బెంగళూరు : ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

2

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు
### ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై

2

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే

**పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది**

**ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్**


2

న్యూఢిల్లీ : రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉం డాలి.. కొత్త మంత్రు లుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయం లోనూ స్పందించారు.

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

**10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన**

**12, 13 తేదీల్లో అమెరికాలో టూర్**



## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

- **చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు**
- **ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం**
- **వివరాలు వెల్లడించన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా**



ముంబై : విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది.

2లో

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్
### దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు

- **పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు**
- **తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం**
- **విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్ : నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

2లో


## యువతకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం...




- **రూ.500 కోట్ల పెట్టుబడితో హెచ్ సీ రోబోటిక్స్ విస్తరణ**
- **ఈ ఏడాది కొత్తగా 500 మందికి.. 3 ఏళ్లలో 2వేల మందికి ఉద్యోగాలు**
- **ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాలకు ఐటీ కంపెనీలు**
- **మేం పెట్టుబడులు తీసుకొస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి**
- **చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం.. బకాయిలు చెల్లిస్తాం**
- **రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

2

## నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ – 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే.

2

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా

ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే పక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు. కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

## ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపుతో ఊరట

### గృహరుణ వినియోగదారులకు తగ్గనున్న ఇఎంఐ

ముంబై : గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది.

# సమస్యలపై నేరుగా తన వద్దకే రావాలి

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో భట్టి మాత్రమే డిప్యూటీ సీఎంగా ఉండేలా హైక మాండ్ నిర్ణయించింది. కాగా, బీసీల కేంద్రంగా రాష్ట్రంలో రాజకీయం మారుతోంది. బీజేపీ సైతం బీసీ సీఎం నినాదంతో ముందుకు వచ్చింది. బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సైతం బీసీకే ఇస్తారని సమాచారం. దీంతో, బీసీ వర్గానికి చెందిన వారికి డిప్యూటీ సీఎంగా డిప్యూటీతో పాటుగా అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన ఇప్పుడు ఆసక్తి కరంగా మారు తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కోసం రేవంత్ హైకమాండ్ తో చర్చలు చేస్తున్నారు. ఈ క్రమంలో బీసీలకు డిప్యూటీ సీఎం పదవి పైన తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. బీసీకి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని నిర్ణయిస్తే ముదిరాజ్ వర్గానికి కేటాయిస్తారని పార్టీ నేతలు అంచనా వేస్తు న్నారు. అదే సమయంలో మంత్రివర్గంలో కొత్తగా అవకాశం ఇచ్చే వారి విషయం లోనూ ఇప్పటికే ఒక స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కొత్త కార్యవర్గం సైతం దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. ఇక, స్థానిక సంస్థల ఎన్నికల పైన ఈ వారంలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ సమయంలో హైకమాండ్ తో రేవంత్ చర్చలు కీలకంగా మారుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణలో రాజకీయంగా ఆసక్తి కర నిర్ణయాలకు అవకాశం ఉందని పార్టీలో ప్రచారం జరుగుతోంది.

## ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ

రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ చేసారు. దీంతో, హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. మోక్షజ్ఞ సరసన మెగా హీరోయిన్ ఖరారు? ప్రతిపాదనలు సిద్ధం పార్టీ ముఖ్య నేతలు చర్చించి.. తమకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరినట్లు పార్టీ నేతలు చెబు తున్నారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. %ూశీఖవతీవస దీఎ% కీలక మంత్రాంగం ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెం ట్స్ నియామకంలో మైనార్టీ- ఎస్సీ- ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంఎలాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022-23 నియామక పక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే

నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్టానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన

### పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు

హైదరాబాద్ : కల్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

# యువతకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం...

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రం లో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్ వర్క్స్ కు చెందిన హెచ్ సీ రోబోటిక్స్ ముందుకొచ్చినట్లు వివరించారు. ఆ వివరాలను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెంటిలియాన్ నెట్ వర్క్స్, హెచ్ సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధితో పాటు పలు రంగాల్లో సేవలు అందిస్తూ.. 2వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చారు. ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయి. ఈ సంఖ్య మూడేళ్ల లో 2వేలకు చేరుతుంది" అని అన్నారు. " ఇప్పటీ వరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్ కే పరిమితమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించాం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆ దిశగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం. సెంటిలియాన్ నెట్ వర్క్స్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్ లో ప్రారంభించింది. మరికొన్ని సంస్థలు కూడా ముందుకొచ్చాయి" అని వివరించారు. "రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం. వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4500 కోట్లు 2016 నుంచి పెండింగ్ లో ఉన్నాయి. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నాం. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు గతంలో కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నాం. దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యథావిధిగా కొనసాగిస్తాం" అని చెప్పారు. "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉంది. గతేడాది దావోస్ లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 పట్టాలెక్కాయి. 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉంది. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాదు.. వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. ఈ ఏడాది కూడా మేం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాం. మేం ఉద్యోగాలను కల్పించేందుకు పాటు పడుతుంటే.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామిక వేత్తలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదు. రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించాం. ప్రతి పక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయి. మాకు రాజకీయాలు కాదు.. రాష్ట్రాభివృద్ధే ముఖ్యం. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న పాలసీలను కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సెంటిలియాన్ నెట్ వర్క్స్ ఛైర్మన్, ఎండీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్ విభాగం ఎంతో సమర్థవంతంగా పని చేస్తోంది

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- ఘనంగా సాయుధ బలగాల డీ మొబిల్కెజేషన్ పరేడ్
- కవాతు ప్రాంగణం సెల్యూట్ బేస్‌ను ఆవిష్కరించిన సిపి



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సివిల్, ప్రధాన విభాగాలతోపాటు ఎఆర్ విభాగం కూడా శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా పునరుద్ధరణ చేసిన అర్మ్డ్ అధికారుల కార్యాలయాలు, సిబ్బంది బ్యారక్, ఎంటిఓ ఆఫీస్ వద్ద పోలీస్ వాహనాలు వాటర్ సర్వీస్ కోసం ఏర్పాటు చేసిన సర్వీసింగ్ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరు కాగా, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు స్వాగతం పలికారు. అనంతరం సిపి నూతనంగా పునరుద్ధరణ చేసిన ఎంటిఓ ఆఫీస్, ఆర్ఐ అడ్మిన్, ఆర్ఐ హోం గార్డ్స్ ఆఫీస్, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన నూతన బ్యారక్, బాత్ రూమ్స్, పరేడ్ గ్రౌండ్‌లో సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. అనంతరం కమీషనరేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో 15 రోజుల పాటు సాగిన కమీషనరేట్ అర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది మొబిల్కెజేషన్ ముగింపు కార్యక్రమంలో పోలీస్ కవాతులో సిపి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా కమీషనరేట్ ఆర్మ్డ్ సిబ్బంది నుండి సిపి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్‌కు ఆర్ఐ అడ్మిన్ దామోదర్ ప్లటూన్ కమాండర్‌గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన డీ మొబిల్కెజేషన్ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారని ఎఆర్ ఎసిపి ప్రతాప్ సిపికి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి జానీ నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ఇన్‌స్పెక్టర్లు, సిఐలు, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ అధికారులు, సిబ్బంది, ఎఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపులకు బ్యాంకు గ్యారంటీలను వారం రోజులలో సమర్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కేటాయింపు బ్యాంకు గ్యారంటీ సమర్పణ పై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపు కోసం 125 మంది రైస్ మిల్లర్లలో 15 మంది మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించడం జరిగిందని, మిగిలిన రైస్ మిల్లర్లు వారం రోజులు బ్యాంకు గ్యారంటీలను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీల జారీ అంశంలో వివిధ బ్యాంకులలో ఆలస్యం అవుతుందని రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, బ్యాంకు గ్యారంటీల జారీ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ జారీ అంశంలో బ్యాంకుల నుంచి ఏదైనా ఇబ్బంది ఉంటే లేదు బ్యాంక్ మేనేజర్ దృష్టికి వెంటనే తీసుకుని వెళ్లాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారం రోజుల గడువు లోగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన బ్యాంకు గ్యారంటీ లను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కోటి, 73 లక్షల విలువైన యంత్రం ప్రారంభం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం మూడవ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్ రావు శుక్రవారం కోటి 73 లక్షల రూపాయల విలువైన క్రేన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఉదయం ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్ అధ్యక్షతన ప్రాజెక్టు బేస్ వర్క్ షాప్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జీఎం సుధాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ట్రాక్టర్ ఇండియా కంపెనీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన 40 టన్నుల సామర్థ్యం గల 1 కోటి 73 లక్షలతో కొనుగోలు చేసిన క్రేన్ యంత్రాన్ని లాంచన ప్రాయంగా ప్రారంభించారు. అనంతరం జీఎం సుధాకర్ రావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. కోట్లాది రూపాయల వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలను అధికారులు సూపర్వైజర్లు కార్మికులు సంయుక్తంగా ఉత్పత్తి ప్రమాణాల్లో పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలన్నారు. అలాగే యంత్రాలను ఆపరేటింగ్ చేసే ఆపరేటర్లు యంత్రాల్లో రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయా, ఉంటే వాటిని అవసరాన్ని బట్టి విధిగా వినియోగిస్తూ, రక్షణతో పనిచేయాలన్నారు. యంత్రాల ద్వారా యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి సంస్థ లోనే ఓసిపి-1 ప్రాజెక్టు ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తగనంతరం బ్రేక్ డౌన్ లో ఉన్న కొమాట్స్ దంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తెచ్చి, సంస్థకు సుమారు కోటి రూపాయలు అదాచేసిన ఉద్యోగులకు జిఎం సుధాకర్ రావు ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హారిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్య నారాయణ, ఇతర అధికారులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు మత్స్యగిరీంద్రుని లగ్గం రేపుకాదు - ఇయ్యాల్లనే

## - ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి




**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో ఈనెల 4వ తేదీ నుండి నిర్వహిస్తున్న శ్రీమత్స్య గిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్వామివారి లగ్గం పత్రికను ఆవిష్కరించిన అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.....ఈరోజు తేది8 శనివారం ఉదయం 11:45 నిముషాలకు భూదేవి - నీలాదేవి అమ్మవార్లతో మత్స్య గిరీంద్రుని కళ్యాణం కొత్తగట్టు గుట్టపై అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని,శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో వెలసిన ఏకైక ఆలయం కావడంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చే భక్తులు సమయానికి గుట్టపైకి చేరుకుని కళ్యాణాన్ని తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.స్వామివారి లగ్గం 8వ తేదీ శనివారం అని గోడ ప్రతులు, ఆటోల ద్వారా ప్రచారం చేయించినా కూడా ఓ ప్రముఖ దినపత్రికలో స్వామి కళ్యాణం ఆదివారం అని ప్రచురితం కావడంతో భక్తులు అయోమయానికి గురికాకుండా ఉండేందుకు శుక్రవారం లగ్గపత్రికను ఆవిష్కరించి భక్తులు, పురప్రముఖులను స్వామివారి లగ్గానికి ఆహ్వానిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ వెంకటరమణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అన్నారం సబ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యులు వెంకటరమణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి కుక్క కాటు మందులు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు తప్పనిసరిగా ప్రతిరోజు విధులకు హాజరై ప్రజలకు బిపి షుగర్ మందులు నెలకు సరిపడా ఇస్తూ తప్పనిసరిగా నెలకు రెండు డెలివరిలను చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డి.పి.ఓ సౌమ్య, వైద్యాధికారి వైద్యులు సల్మాన్, వైద్యురాలు మానస, సూపర్వైజర్ సరోజా, స్టాఫ్ నర్స్ షహనాజ్, ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్లు బర్రె మంజుల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక అవుతా...

## - న్యాయవాది మెతుకు హేమలత పటేల్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టబద్దుల ఎమ్మెల్సీగా గెలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో వెనకబడిన ప్రాంతాల నిరుద్యోగుల, ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికై పోరాటం చేస్తానని న్యాయవాది మెతుకు హేమలత పటేల్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత మీడియాతో హేమలత పటేల్ మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరించడం కోసం ఒక మహిళగా పట్టభద్రులు తరపున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని అన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత నిర్మూలనే కాంక్షగా పోరాడుతా. ఉద్యోగుల ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పని వేళలు, పని ప్రాంతం, మొదలైనవి సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేసి వారికి అండగా ఉంటానని ,నేను నమ్ముతున్నా న్యాయ చట్టం సాక్షిగా తెలియజేస్తున్నానని అన్నారు..

# సంపాదకీయం

## ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్ర్య సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ధి ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

## వ్యవసాయరంగం బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి

### దిగుమతులను తగ్గించి..స్వయం సమృద్ధి సాధించాలి

### వ్వయసాయాధారిత పరిశ్రమలకు ఊతమివ్వాలి



న్యూఢిల్లీ : వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశంలో సమజవనరులు ఉన్నా, ఇంకా దిగుబడులపై ఆధారపడుతున్నాం. వంటనూనెలు, పప్పుల దిగుమతులపై పునరాలోచన చేయాలి. సొంతంగా ఆహారధాన్యాలను ఉత్పతత్ఇ చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలి. కార్పోరేట్లకు ఇస్తున్న రాయితీలను రైతులకు కూడా వర్తింపచేసి పంటలను పండించుకునే దిశగా అడుగులు వేయాలి. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

## అమెరికాలోనూ ఉద్యోగుల కోత

### ట్రంప్ చర్యలతో స్వదేశంలోనూ వ్యతిరేకత

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్‌ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్‌ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. సీసీపైనా ఆంక్షలు.. మరోవైపు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

## వరుసగా రెండురోజులు స్కూళ్లకు సెలవులు




హైదరాబాద్ : వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి. 4 ఆదివారాలతో పాటు శివరాత్రి పండుగ కూడా ఈ నెలలోనే వచ్చింది. వీటికి తోడు అదనంగా మరో రోజు కూడా సెలవు దొరకనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకుగానూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దృష్ట్యా పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, స్కూల్ టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు ప్రభుత్వాలు సెలవు ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఈ నెల 27న కూడా సెలవు మంజూరు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణతో పాటు ఏపీలో శివరాత్రి పర్వదినం తర్వాత రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నిక జరగనుంది. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం స్థానాల్లోనూ ఎలక్షన్స్ నిర్వహిస్తారు.

## నేను లావణ్య ఇంట్లో డ్రగ్స్ ఎక్కడా అనలేదు


### డ్రగ్స్ వాడితే పట్టించాలని మాత్రమే తెలిపాను : శేఖర్‌బాషా

హైదరాబాద్ : లావణ్యను డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నం చేశారని, అందులో భాగంగానే శేఖర్ బాషా కూడా మస్తాన్ సాయితో ఫోన్‌లో మాట్లాడారంటూ ఆర్జేకు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో శేఖర్ బాషా మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకెళ్లి లావణ్య ఇంట్లో పెట్టమని ఎక్కడా చెప్పలేదని.. మస్తాన్ సాయి కాల్ చేసిన సమయంలో డ్రగ్స్ వాడుతున్నట్లైతే కచ్చితంగా పట్టించాలని ఉద్దేశంతోనే కాల్ మాట్లాడినట్లు.. తనకు ఈ అంశంతో ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. లావణ్య ఎన్నోసార్లు అనేక చోట్ల పట్టుబడ్డారని తెలిపారు. తనను ఇరికించారని చెబుతున్న లావణ్య డ్రగ్స్ టెస్టు ఎందుకు చేసుకోవడం లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో 40రోజుల పాటు జైల్లో ఉన్న లావణ్య అమాయకురాలా అని ప్రశ్నించారు. లావణ్య డ్రగ్ తీసుకుంటుంది అనే విషయాన్ని మస్తాన్ సాయి చెప్పాడని తెలిపారు. లావణ్య గురించి సమాచారం ఇస్తామని మస్తాన్ సాయి చెబితేనే అతడితో ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే లక్ష్మీ పడాల గురించి మాట్లాడుతూ.. తనను చంపడానికి ఆమె కుట్ర చేసిందన్నారు. లావణ్యతో ఉంటూ ఆమె తమ్ముడితో స్నేహం చేస్తూ తనను చంపాలని ఎన్నో ప్లాన్‌లు వేశారని చెప్పుకొచ్చారు. లక్ష్మీ పడాల దాదాపు ఏడుగురిపై రేప్ కేసులు పెట్టారని.. అందులో ఎస్పీ కూడా ఉన్నారన్నారు. కోర్టు నుంచి తప్పించుకుని తిరుగుతున్న క్రిమినల్ లక్ష్మీ పడాల అంటూ వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ పెడ్లర్‌తో చేరి తనను చంపడానికి స్కెచ్ వేసిందని వ్యాఖ్యలు చేశారు. ప్రతీ నిర్దోషికి తాను ఆయుధమవుతానని అన్నారు. జానీ మాస్టర్ తనపై అత్యాచారం చేశారనే దానిపై విచారణకు జరుగుతున్న సమయంలో ప్రైవేటు ఆడియోలను శేఖర్ బాషా సోషల్ మీడియాలో వైరల్ చేశారని.. తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందంటూ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన.. బహిరంగంగానే చర్చ జరుగుతోందని.. తన వద్ద సమాచారాన్ని మాత్రమే షేర్ చేశానని.. ఇందులో ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని శేఖర్ బాషా చెప్పుకొచ్చారు.



## చతుర్విధ ఫల పురుషార్థాలు

తిరుమల : చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడు న్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు. వర్షరుతువులో చెరువుల దగ్గర కప్పల బెకబెకలే బాగా వినిపిస్తాయి. అటువంటి సమయంలో కోకిల తన పంచమస్వరం వినిపించక మౌనంగానే ఉంటుంది. ఆ ధ్వని కాలుష్యంలో తన స్వరం వినిపించకపోవడమే మంచిదనుకుని మిన్నకుంటుంది. అంతమాత్రంచేత అది ఓడినట్లు కాదుగదా! 'అనువుగాని చోట అధికులమనరాదు' అన్న వేమన పలుకులు అక్షరసత్యాలు.



ఆధ్యాత్మికం

# ఎన్నో ఏళ్ల నిరీక్షణ - ఫలించిన మాదిగల పోరాటం

- తెలంగాణలో ఎస్సీల వర్గీకరణ అమలుకు ఆమోదం
- 30ఏళ్లుగా మాదిగలు చేస్తున్న పోరాటం ఫలించడంతో పెద్దపల్లి నియోజకవర్గంలో అంబరాన్ని అంటిన మాదిగల సంబరాలు
- సీఎం, మంత్రి వర్గానికి, స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావులకు కృతజ్ఞతా ర్యాలీ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాదిగల ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించడంతో పెద్దపల్లి పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తెలంగాణలో ఎస్సీల వర్గీకరణ అమలుకు ఏకసభ్య కమిషన్ ను నియమించి వర్గీకరణకు సానుకూల నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెప్పించుకొని ఈనెల 4న జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ఆమోదం పొందిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం రోజున సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్గానికి, స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎస్సీ మాదిగ ఉప కులాలు,పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు.పెద్దపల్లి స్థానిక జెండా చౌరస్తా నుండి కమాన్ మీదుగా బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో ర్యాలీ కొనసాగింది. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాదిగల ఉద్యమ



నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ వర్గీకరణకు సంబంధించి వెంటనే గెజిట్ పబ్లిష్ చేయాలని మాదిగ సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ ఉప కులాలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ నుండి మరో రెండు శాతం పెంచాలని కోరారు. వర్గీకరణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు నివాళులు అర్పించారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, ఎలిగేడు మండల నాయకులు కొండయ్య, జూలపల్లి మండల నాయకులు రామస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల రాజేశం, బొంకూరి నరసయ్య, పెరిక రాజేశం, కుక్క మల్లేష్, సిరిసిల్ల శంకర్, అరికెళ్ల లచ్చయ్య, మారేపల్లి రాజు, కుమ్మరి ముఖేష్, వడ్డేపల్లి బాలయ్య, కళాకారులు, మహిళా డప్పు బృందాలు, వందలాదిమంది మాదిగ సోదరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప ఆలయ అభివృద్ధికి నావంతు కృషి చేస్తా

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన హరిహరపుత్ర శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం వైభవంగా నిర్వహించిన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, నాయకులు పసుల వెంకటయ్య, అంతగిరి వినయ్ కుమార్,మామిడి నరేష్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, మల్లేషం, కాసిపాక రమేశ్, శ్రీనివాస్, ఎం.రాజు,చిట్టి ప్రదీప్ రెడ్డి,మధు,యశ్వంత్, సాయివర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపలి (చింతలకుంటపల్లి) లో గడ్డం శశిధర్ రెడ్డి తన తల్లి దివంగత భూలక్ష్మి స్మారకార్థం నిర్మించ తలపెట్టిన ఫంక్షన్ హాల్‌కు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గడ్డం శశిధర్ రెడ్డి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి, మాజీ ఎంపిపి ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి, మామిడి సంజీవ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చర్చలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నా..

- నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం, ఫిబ్రవరి,7 (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీల 30ఏళ్ల ఆకాంక్షను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ.. ధర్మారం మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గాగ్గిరెడ్డి తిరుపతి రెడ్డి ఏర్పాటుచేసిన పాలాభిషేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విప్ అడ్లూరి మాట్లాడుతూ... 30 ఏళ్ల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించి ప్రకటించిన సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి కి పాలభిషేకం చేయడం దళిత వర్గానికి చెందిన వాడిగా చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం బీసీ కుల గలన చేయలేదు అది కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది. ఎస్సీ వర్గీకరణ బిసి కుల గణన అసెంబ్లీ చర్చలో నేను ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఈ సందర్భంగా



ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని అణిచివేసింది అంతేకాకుండా మందకృష్ణ మాదిగ ను జైలు కూడా పంపించిన సందర్భం ఉంది.మా నాయకుడు అన్ని వర్గాల నాయకుడు ముఖ్యమంత్రి గొప్ప నిర్ణయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు అని మాట్లాడారు.



# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

## - నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ప్రయాణికుడు పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించి ఆటో డ్రైవర్ ఆవునూరి ప్రశాంత్ నిజాయితీని చాటుకున్నాడు. శుక్రవారం స్థానిక బస్టాండ్ నుంచి మార్కండేయకాలనీ వైపు ఆటోలో వెళ్తున్న ప్రయాణికుడు విలువైన ఫోన్‌ను ఆటోలో జారవిడుచుకున్నాడు. దాన్ని గమనించిన ఆటో డ్రైవర్ ప్రశాంత్ నిజాయితీతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫోన్‌ను అప్పగించాడు. దీంతో సెల్‌ఫోన్ యాజమానిని పిలిచి ఆటో డ్రైవర్ చేతుల మీదుగా వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ సెల్‌ఫోన్‌ను అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ప్రశాంత్‌ను ఈ సందర్భంగా వారు అభినందించారు.

# ప్రచారం జోరుగా సాగిస్తున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి7(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని ఇప్పటివరకు గెలిచిన ఏ ఒక్క నాయకుడు పట్టబద్రులను పట్టించుకోలేదని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టభద్రుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తినని పట్టబద్రులు ఆలోచించి తమ ఓటుతో సరైన వ్యక్తిని ఎన్నుకొని యువత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, పదవ తారీకు సోమవారం రోజున భారీ ర్యాలీతో వెళ్లి తను నామినేషన్ ని వేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని పట్టబద్రులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు టీచర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తను స్వతంత్ర అభ్యర్థిగా వస్తున్నానని తన మేనిఫెస్టోను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు పాండు, విటల్, గౌతమ్, ప్రభు పటిల్, సిద్ధారెడ్డి అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్వేత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**పెగడపల్లి, ఫిబ్రవరి, 7 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొక్కుల శ్వేత కుటుంబాన్ని పరామర్శించిన పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మొదటిసారి పెగడపల్లి మండలంలో ఎస్సై బాధ్యతలు స్వీకరించి సేవలు అందించిన ఎస్సై కొక్కుల శ్వేతను ప్రజలు మర్చిపోలేరని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సాయిని రవీందర్, మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు నాగుల రాజశేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాచకొండ ఆనందం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో

# నైట్ హాల్ట్ నిర్వహించిన అదనపు కలెక్టర్

- విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించారు. ఎస్సీ బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్యా బోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, జిల్లా లోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు. రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం



నిర్దేశించిన కామన్ మెన్యూను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. పిల్లలు కూడా హాస్టల్‌లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని అదుపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ దాఖలు చేసిన బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

- విద్యావంతుల, పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా
- పట్టభద్రులను బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మోసం చేశాయి
- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి7(ది క్రైమ్ న్యూస్) కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ , మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంతులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని, నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టబద్రులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల,



పట్టభద్రుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించి అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ%శీ%,



గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలిరాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఒగ్గడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీదు గా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు. నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడకుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు. విద్యావ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి



రంగులు మార్చినట్టు,తోడేలు జింక చర్మం కప్పుకున్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని ఉత్తర కుమారుడిలా ప్రగాల్బలు పలుకుతున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఐఐటి, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమనించాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మీరు ఇస్తున్న ప్రోత్సాహం నేను ఎన్నటికి మరిచి పోను, మీలో ఒక్కడిగా మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరింపచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పట్టభద్రులకు, నిరుద్యోగులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాపూరి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** మంథని పట్టణ సమీపంలోగల గంగాపురి సమీపాన ఓడేడు రోడ్డు నుండి మంథని వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న టాటా సుమోను ఢీకొట్టి ట్రాక్టర్ కింద పడ్డ ప్రమాదంలో బోయిన్ పేటలోని గొల్లగూడెం నివాసి మిరియాల రాజు అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక్కడే కుమారుడు హర్షవర్ధన్ 17 సం"లు దడియ పూర్ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. 4750 గల బైకు పై వస్తుండగా జరిగిన ప్రమాదంలో సంఘటన స్థలంలోనే ఆ వ్యక్తి చనిపోవడం జరిగింది. మిర్యాల హర్షని స్థానికులు గుర్తించి అకస్మారక స్థితిలో ఉన్న అతడిని 108అంబులెన్స్ కి సమాచారంఇవ్వగానే వాహనంలో యువకుడినిమంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# మురికి కాల్వల నిర్మాణానికి సింగరేణి అధికారులు సర్వే



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** కమాన్ పూర్ మండల పరిధిలోని పెంచికలపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఆర్జీ-టు ఇంజనీర్లు మురికి కాల్వ నిర్మాణానికి సర్వే నిర్వహించారు. గ్రామంలో మురికి కాలువలు, రోడ్లు నిర్మించాలని సింగరేణి సంస్థ ఆర్.జి-టు జి.ఎం బండి వెంకటయ్యను పల్లె నారాయణ వినతి పత్రం ఇటీవల సమర్పించారు. దీని గాను స్పందించిన జిఎం సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ సివిల్ ఇంజనీర్ శ్రీరాముల నరేష్ ను పంపించి కొలతలు చేశారు. రోడ్డుకు, మురికి కాలువలకు స్పందించిన జిఎంకు పల్లి నారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు రాళ్ల శంకర్ జంపాల శ్రీనివాస్ ,గండికోట రాము, పెగడ సతీష్, మబ్బు హరికృష్ణ ,కొత్త మల్లేష్, కిట్టు, పల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** కమాన్ పూర్, రొంపి కుంట సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ .నాల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలనుండి 11 గంటల వరకు ఈ రెండు సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతుల దృశ్య విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి, గుండారం నాగారం రొంపి కుంట పేరా పల్లి గుండారం పెంచికలపేట సిద్ది పల్లె లింగాల రాజాపూర్ గ్రామాల్లో విద్యుత్ 2 గంటలపాటు నిలిచిపోతుందని దీనికిగాను వినియోగదారులు సహకరించాలని కోరారు.



# రోడ్డు ప్రమాదంలో చనిపోయిన హర్షవర్ధన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- ప్రజాసంఘాల నాయకులు డిమాండ్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి టర్నింగ్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్నటువంటి ఇంటర్ విద్యార్థి హర్షవర్ధన్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. ప్రభుత్వఆసుపత్రిలోఉన్న మృతదేహాన్ని ప్రజాసంఘాల నాయకులు సందర్శించి వారి కుటుంబాని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించి నాయకులు మాట్లాడుతూ గంగాపురి టర్నింగ్ వద్ద చాలా ప్రమాదాలు జరుగుతా ఉన్నాయని ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆర్ అండ్ బి అధికారులు వేగా నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అలాగే పోలీస్ శాఖ వారు సీసీ కెమెరాలు, మున్సిపల్ శాఖ అధికారులు ఆ కూడలిలో ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య ఉన్నారు.

# నలుగురు మావోయిస్టు దళ సభ్యులు అరెస్ట్



**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు వద్ద చర్ల పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగా సుమారు ఉదయం ఎనిమిది గంటల సమయంలో నలుగురు వ్యక్తులు తమ చేతిలో పాల్తీన్ కవర్లతో తిప్పాపురం నుండి వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని కవర్లను పరిశీలించగా వాటిలో మావోయిస్టుల కరపత్రాలు లభ్యమవ్వగా ఆ నలుగురు పార్టీ సభ్యులను అరెస్టు చేసినట్లు చర్ల సీఐ రాజు వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పట్టుబడిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.వీరు గట్టుపల్లి ఊర (45) అలియాస్ సోమన్న, పోలంపల్లి గ్రామం బీజాపూర్ జిల్లా, మడకం ఉంగ (19) చింతల్ నార్ సుక్మా జిల్లా, కడితి లక్కే (19) అలియాస్ మంజు, ఆలనర్ గ్రామం దంతేవాడ జిల్లా, సోడి సుక్కి (19) గొండపల్లి గ్రామం సుక్మా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించినట్లు తెలిపారు.వీరి వద్ద నుంచి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 30 కరపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే అనేకమంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుతున్నదని తెలిపారు. పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునేవారు బంధుమిత్రుల ద్వారా గాని తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో గాని సంప్రదించగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తత్వవేత్త ఎజ్రా మల్లేశం ఆధ్వర్యంలో

# గురుకుల విద్యార్థులకు ప్రేరణ తరగతులు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి గురుకుల పాఠశాల/ కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మనస్తత్వవేత్త ఎజ్రా మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రేరణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.... విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా సబ్జెక్టు వారీగా రీడింగ్ రైటింగ్, రివిజన్, డిస్కషన్ చేస్తూ విద్య పట్ల శ్రద్ధ కనపరచి ప్రతీ సబ్జెక్టు సులువుగా అర్థం చేసుకుని లక్ష్యం వైపే అడుగులు వేస్తూ తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. విద్యార్థులకు పరీక్షల ముందు సమయం ఎంతో విలువైందని కాబట్టి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చదవి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా విద్యార్థులు ఉండాలని సూచించారు. అనంతరం గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మాట్లాడుతూ..... 2024-25లో దేవంపల్లి గురుకుల విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ లో అత్యున్నత ఫలితాలు సాధించాలని కోరుతూ ఏలాంటి అనుమానాలున్న ఉపాధ్యాయులు మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని, విద్యార్థుల గురి ఎప్పుడు వారి లక్ష్యం పైనే ఉండాలని సూచించారు.కార్యక్రమంలో డి ఆర్ డి ఓ గురుకుల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, దేవంపల్లి గురుకుల పాఠశాల కళాశాల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల్లు, దేవంపల్లి పేరెంట్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగు రం రమేష్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేనుకుంట బాబు, తదితరులు పాల్గొన్నారు.



# బీమా చట్ట సవరణ బిల్లు 2024ను తిరస్కరించాలి

- ఏఐఐఈఏ హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి కుమార్ స్వామి



**హుజురాబాద్ ఫిబ్రవరి 7 (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న 2024 బీమా చట్ట సవరణ బిల్లును ప్రతి ఒక్కరు తిరస్కరించాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు బొంకూరి కుమార్ స్వామి కోరారు. బీమా చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట సవరణ బిల్లు ద్వారా వచ్చే ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కుమార్ స్వామి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో తిరోగమన బీమా సవరణ బిల్లు 2024 ను ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పాలసీదారులకు, సాధారణ పౌరులకు, ప్రభుత్వ రంగ బీమా పరిశ్రమ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఈ అనాలోచిత బీమా చట్ట సవరణలను పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) నేతృత్వంలో బీమా ఉద్యోగులు బీమా చట్ట సవరణల బిల్లు 2024 కు వ్యతిరేకంగా తీవ్ర పోరాటానికి, సమ్మెతో 'సహా ఇప్పటికే సంసిద్ధంగా ఉన్నామన్నారు. భారతీయ బీమా పరిశ్రమకు ఏమాత్రము అవసరం లేని ఈ సవరణలు అటు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గాని, పాలసీదారులకు గాని ఎటువంటి ప్రయోజనాన్ని చేకూర్చక పోగా, బీమా పరిశ్రమకు తప్పకుండా ప్రతికూలంగా మారుతాయన్నారు. బీమా జాతీయకరణ జరిగిన 1956 కంటే ముందు దేశీయ బీమా రంగంలో నెలకొని ఉన్న ఆర్థిక మోసాలకు, పాలసీదారుల వంచన వంటి పరిస్థితులకు, ఈ సవరణలు తప్పక దారి తీస్తాయన్నారు. ఈ చట్ట సవరణ బిల్లును ప్రతిఒక్కరు తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఐఈఏ బ్రాంచ్ కార్యదర్శి ఆకుల చందర్, పి శ్రీనివాస్, రిచిత్ రెడ్డి, అంజలి, ఆర్ కుమారస్వామి, ఏం. ప్రేమకుమార్, ఎల్ఐసి ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సమీకృత వసతిగృహం, కస్తూర్బా పాఠశాలను అడిషనల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటగది, డైనింగ్హాల్, మూత్రశాలలు, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు రుచికరమైనభోజనం అందించాలని తెలిపారు. నాణ్యమైన విద్య అందించేందుకు, విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని, పేద విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్ర సర్కార్ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ శైలజ, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, శానిటరీ ఇన్ స్పెక్టర్ కొమ్ము దేవేందర్, హెల్త్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 7, (ది క్రైమ్ న్యూస్):** పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరుల ను ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆశీర్వదించారు. ధర్మపురి మండల కేంద్రంలోని కర్నెఅక్క పెళ్లి ఫంక్షన్ హాల్లో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్సనల్ సెక్రటరీ సంగి సాయి కిరణ్ సోదరిమని అనుష మహేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి సతీమణి కాంతా కుమారి ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో లక్ష్మణ్ కుమార్తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణ జామ మస్జిద్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అబ్దుల్ రెహ్మాన్



**బెల్లంపల్లి ఫిబ్రవరి 7 ( ది క్రైమ్ న్యూస్):** జామ మస్జిద్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన అబ్దుల్ రెహ్మాన్ను పట్టణ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నయీం మాట్లాడుతూ అబ్దుల్ రెహ్మాన్ మృదు స్వభావి, తనతో నాకు చాలా కాలం నుండి మంచి సన్నిహితం ఉందని వారు ఎన్నిక కావడం నాకు చాల సంతోషకరంగా ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్, మాజీ పట్టణ అధ్యక్షుడు జావేద్ ఖాన్, సీనియర్ నాయకులు ఎండీ.ఇక్రముద్దిన్, మైనారిటీ నాయకులు ఎండీ ఖాజా పాషా, మంచిర్యాల జిల్లా ఏన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి షేక్ యూనస్, హమీద్, అఫ్జల్, ఆసిఫ్, షకీల్, పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షుడు అబ్దుల్ జాబి, ఇలియాజ్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రైవేటు వైద్యులు నిబంధనలు పాటించాలి

### - డి ఎం హెచ్ ఓ గుండాల మురళీధర్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ తెలిపారు. తాజాగా పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన తరుణంలో శుక్రవారం ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. చికిత్స సమయంలో ఏ ఏ ఔషధాలు , మందులు వినియోగించారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ.... ప్రైవేటు ఆసుపత్రులు నిబంధన మేరకే వైద్యం అందించాలని, అర్హతలకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు అనుమతి పత్రాలను పునరుద్ధరించుకోవాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2010 ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇరుకు గదుల్లో ఆసుపత్రులు నిర్వహించవద్దన్నారు. తనిఖీలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ సారంగం మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ కే.వి.రాజు, వైద్యులు డాక్టర్ జ్వలిత మీరాజ్ పాల్గొన్నారు.

## మండలం చేయాలని మూడో రోజు కొనసాగిన ధర్నా రాస్తారోకో

### - మండలం ప్రకటన చేసే వారికి ఆందోళన వినిపించేది లేదంటున్న గ్రామ ప్రజలు





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని మండల చేయాలని గ్రామస్తులు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తున్నారు. ఇట్టి ఆందోళనకు రోజురోజుకు తీవ్ర ధూపం దాలుస్తోంది. హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై ఉప్పల్ కను క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం మూడవరోజు రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో దాదాపు గంటసేపు కొనసాగింది. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కమలాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ పోలీస్ బృందంతో ధర్నా చేస్తున్న స్థలానికి వచ్చి ఆందోళన కారణమని శాంతింప చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కూడా ధర్నాలో పాల్గొనాలి - స్టూడెంట్ జేఏసీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిన్న సాయంత్రం మండల సాధనకు సంఘీభావం తెలిపారు. దీనిలో భాగంగా కొత్తగా మండల ఏర్పాటుకు సహకరించాలని ఆయన మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో స్టూడెంట్ చేసి కౌశిక్ రెడ్డిని తమతో పాటు మండల సాధన కోసం ధర్నాలో పాల్గొనాలని కోరింది.

# ఎస్సీల ముప్పై ఏళ్ల ఆకాంక్షను అసెంబ్లిలో ఆమోదించిన

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన విప్ అడ్లూరి లక్ష్మణ్




**ధర్మపురి, ఫిబ్రవరి 7, (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీల ముప్పై ఏళ్ల ఆకాంక్షను అసెంబ్లిలో ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం సంతోషంగా ఉందన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ధర్మపురి మండలం కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ల ముప్పై ఏళ్ల ఆకాంక్ష వర్గీకరణ అసెంబ్లిలో ఆమోదించి ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం దళిత వర్గానికి చెందిన వాడిగా చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయలేదు కానీ మా నాయకుడు జడ్జిమెంట్ వచ్చిన వెంటనే అసెంబ్లీలో ఆమోదించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని కమిటీని నియమించి కమిటీ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించి కులగణన చేయడం జరిగిందని లక్ష్మణ్ కుమార్ వివరించారు. మాజీ జస్టిస్ ఏకసభ్య సభ్య కమిటీ చైర్మన్గా షబీబ్ ముక్తాల్ ని నియమించి వారి నివేదిక ద్వారా అసెంబ్లీలో చర్చించడం జరిగిందని ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కానీ బీసీ కుల గణన చేయలేదు అది మా ప్రభుత్వమే చేసిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిసి కుల గణన అసెంబ్లీ చర్చలో నేను ఉండడం నా అదృష్టంగా భావిస్తున్న అని ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంట అని లక్ష్మణ్ కుమార్ అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని అణిచివేసిందని అంతేకాకుండా మందకృష్ణ మాదిగని జైలుకు పంపించిన సందర్భం ఉందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మా నాయకుడు అన్ని వర్గాల నాయకుడని వారి గొప్ప నిర్ణయాన్ని టీఆరెస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భయానక పరిస్థితిలో అడవి సోమన్ మానేరు బ్రిడ్జి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** మంథని,భూపాల్ పల్లి, కాలేశ్వరం పట్టణాలకు నిత్యం రాకపోకలకు అనుసంధానంగా ఉన్నటువంటి అడవి సోమన్ పల్లి మానేరు బ్రిడ్జి పరిస్థితి భయానక స్థితి లో ఉందని వాహనాదరులు, ప్రజలు బ్రిడ్జి పునర్ నిర్మాణ,నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇది రెండు జిల్లాల ఆర్ఎండి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నార అనేది ప్రజల ఆలోచన. ఈ మానేరు బ్రిడ్జిపై ఇప్పటికి ఎన్నో కథనాలు వచ్చినా ఇప్పటికీ అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదన్నది అంతు చిక్కని ప్రశ్న.? లేకపోతే కొంతమంది ప్రజల ప్రాణాలు కోల్పోయినాక, ఆస్తి నష్టం జరిగిన తర్వాత ప్రభుత్వ అధికారుల్లో చలనం వస్తుందా అని ప్రజలు భావిస్తున్నారు. ఏదైనా ప్రమాదం మాత్రం జరిగితే దానికి బాధ్యులు నిర్లక్ష్యపు అధికారుల దిద్దుబాటు లేని చర్యగా పరిగణిస్తారు. ఈ మానేరు బ్రిడ్జి పై నుండి ఎన్నో లక్షల క్యూబిక్ మీటర్ల లోడుతో ఇసుక లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. భారీ వాహనాల ప్రయాణాలు, అవసరాల రిత్యా ఎప్పుడూ ప్రజానికం నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తుంటారు .ఈ మానేరు బ్రిడ్జి ఒకప్పటి మంథని ప్రాంతం నుండి సమైక్యాంధ్ర పాలనలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ పీవీ నరసింహారావు హయాంలో రూపకల్పన చేసి ఇప్పటికీ దాదాపు 50 సంవత్సరాలు దాటి గడుస్తూ ఉన్నది. ఈ బ్రిడ్జ్ నాణ్యత, కాల పరిమితి గతించిపోయి పక్కకు ఉన్న వాల్స్ పడిపోయి శిథిల వ్యవస్థకు చేరుకున్నది. ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం జరగక ముందు ఈ బ్రిడ్జి పునర్ నిర్మాణ,నివారణ చర్యలు చేపట్టి ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

## సింగరేణిలో పనిచేసి పదవిరమణ పొందిన రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**- పెన్షనర్ల సమస్యలను పరిష్కారం చేయాలి**

**- సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పలువురిని కలవడం జరిగిందని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య తెలిపారు.సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియషన్ సెక్రటరీ యం.రమాకాంత్, బిఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య లని కలిసి సింగరేణి ఫెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. అనేక నష్టాలతో సతమతమవుతూ ఉన్న సింగరేణిని, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి యాజమాన్యం యొక్క ఆదేశాలతో పని చేసి తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యంమయి భారత దేశానికి వెలుగులు ఇచ్చి అనేక లాభాలు వచ్చే విధంగా 30నుండి 40 సంవత్సరాలు సింగరేణి లో పనిచేసి పదవిరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు చాలి చాలని పెన్షన్, సరియిన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియచేస్తూ ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య, ట్రెసరర్ వంగా రాజసమ్మయ్య, నాయకులు కొండ సమ్మయ్య,ప్రతాప్ రెడ్డి,కి పి యచ్ ఐలయ్య,నూనె రాజేశం,వేపచెట్టు రాజయ్య, బండారి రాజయ్య,కే.సంపత్ కుమార్, మంతిని పోషం తదితరులు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ కార్మికునికి తోటి కార్మికులు, అధికారులు ఆర్థిక సాయం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** రామిళ్ళ రమేష్ అనే కాంటాక్ట్ కార్మికునికి తోటి కార్మికులు, సింగరేణి ఓసి-వన్ సిహెచ్పి ఓవర్ మెయిన్స్ సిహెచ్పి సింగరేణి కార్మికులు ఆర్థిక సాయం అందించారు. గత మూడు నెలల క్రితం రామిల్ల రమేష్ అనే కాంట్రాక్ట్ కార్మికునికి పనిచేసే సమయంలో కాంటబాట్లు పడి కాలు విరుగ్గా ఐఎన్టీయూసి సెక్రెటరీ జనరల్ మినిమమ్ వేజెస్ అడ్వైజర్ చైర్మన్ జనక్ ప్రసాద్ సింగరేణి గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో కార్మికుడిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆపరేషన్ చేయించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు చూసించారు.మానవత దృక్యంతో సింగరేణి కార్మికులు సిహెచ్పి కార్మికులు ఆర్థిక సాయంగా ఇరువై ఏడు వేల రూపాయలు రమేష్ కు అందించారు.అలాగే సిహెచ్పి హెడ్ హూర్ మాన్ భూమయ్య లక్ష్మీపతి రవీందర్ మేస్త్రి ఆధ్వర్యంలో రెండు క్వింటల్లా బియ్యాన్ని అందజేయడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికుడు రామిల్ల రమేష్ కు ఆర్థిక సాయం చేసిన అధికారులకు తోటి కార్మికులకు ఐఎన్టీయూసి సింగరేణి కోల్ మైండ్స్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ ఉడుత శంకర్ యాదవ్, ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి, లు ఐఎన్టీయూసి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి సింగరేణి కోల్ మైండ్స్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్. సెంటర్ సెక్రెటరీ ఉడుత శంకర్ యాదవ్, ఆర్.జి-త్రీ వైస్ ప్రెసిడెంట్ బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి పాల్గున్నారు.

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**చర్ల,(ది క్రైమ్ న్యూస్):** చర్ల మండలం లోని పూజారి గూడెం,లెనిన్ కాలనీ, సింగసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్ లోని 130 మంది నిరు పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చర్ల ఎస్సై కేశవ్, నీలి ప్రకాష్ చేతుల మీదుగా నూతన దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తునటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి,లక్ష్మీ నారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణారెడ్డి ,సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, రిటైర్డ్ టీచర్ కొంగూరు. నర్సింహారావు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్లో దారుణం



**శంషాబాద్ ఫిబ్రవరి 7 (ది క్రైమ్ న్యూస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ ఫ్రంట్ జీసస్ స్కూల్లో దారుణం జరిగింది .ఫస్ట్ క్లాస్ చదువుతున్న ఆరు సంవత్సరాల విద్యార్థినిపై అదే స్కూల్లో బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న జోసెఫ్ రెడ్డి అనే వ్యక్తి అసభ్య ప్రవర్తన. బాలిక అసభ్యంగా ప్రవర్తించిన డ్రైవర్ జోసఫ్ రెడ్డి .విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో స్కూల్ వద్దకు చేరుకున్న తల్లిదండ్రులు .ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ విద్యార్థి నాయకులు స్కూల్ వద్ద బాలిక కుటుంబ సభ్యులు ఏబీవీపీ నాయకులు ఆందోళన పోలీసుల రంగ ప్రవేశం పోలీసులకు ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ నాయకులకు మధ్య వాగ్వివాదం పరిస్థితి ఉద్రిక్తం ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించిన పోలీసులు. తమకు న్యాయం చేయాలంటూ బాలిక తల్లిదండ్రుల ఆవేదన చెందుతున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ ద్వార పూజలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయ ద్వార పూజలను శుక్రవారం వేద పండితులు నిర్వహించారు. ప్రశాంత్ నగర్ వాసులు నిర్మించుకుంటున్న ఈ ఆలయానికి వేద పండితులు చంద్రశేఖర శాస్త్రి శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో కొత్తపల్లి రామారావు సూర్య కుమారీలు ప్రతిష్టాపన కార్యక్రమంలో పూజలు నిర్వహించారు. త్వరలోనే ఆలయ పనులు పూర్తి అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంటిపూడి రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, శ్రీనివాస్, రవి, సత్యనారాయణ, రాంబాబు, పర్వతనేని శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది గంధం శివ పై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** హన్మకొండ జిల్లాలో ప్రముఖ సీనియర్ న్యాయవాది గంధం శివ పై హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి తో పాటు మరికొంతమంది పోలీసులు చేసిన దాడిని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. సదరు న్యాయవాదిపై దాడి చేయడమే కాకుండా నానా దుర్భాషలు ఆడి వారిపైనే కేసు పెట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో విధి నిర్వహణలో కొన్నిచోట్ల కొంతమంది పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నేతల ప్రసన్నం కోసం పోస్టింగ్స్ కోసం న్యాయవాదులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం సర్వ సాధారణం అయిందన్నారు. హన్మకొండ ట్రాఫిక్ సిఐ, పోలీసులు చేసిన దాడిపై కేసు కూడా నమోదు చేసిన ప్రభుత్వం వెంటనే విచారణ కూడా జరిపించి సదరు సిఐ తో పాటు పోలీసులను సస్పెండ్ చేసి, భవిష్యత్లో న్యాయవాదులపై ఎలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా చూసుకోవాలి

**- గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 07:** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు ఆదేశాల మేరకు రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం అయ్యాయని దీంతో రైతులకు నష్టం వాటిల్లోందని పేర్కొన్నారు . కేవలం వేల సంఖ్యలో వైర్ దొంగతనం చేస్తే లక్షలాది రూపాయలు రైతులు పంటలు ఎండిపోయిన నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 100 నెంబర్కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. రాత్రి వేళల్లో రైతులు సైతం గస్తీ తిరుగుతూ ట్రాన్స్ఫార్మర్లపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ అప్పాసి నాగరాజు పటేల్ ,లైన్మెన్ రాజేందర్, గ్రామస్తులు ముసుకుల నరేందర్ రెడ్డి, గడ్డం సదయ్య, జనగామ కృష్ణ, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

# తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నవ్

## శ్రేయస్‌కు సడెన్‌గా రోహిత్ కాల్..



ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు దిగి భారత జట్టు విజయంలో శ్రేయస్ అయ్యర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే నిజానికి తనను ఈ మ్యాచ్ లో ఆడే అవకాశం చాలా లక్కీగా వచ్చిందని చెప్పాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయపడటంతో కెప్టెన్ రోహిత్ శర్మ.. తొలివన్డేకు సిద్ధంగా ఉండమని చెప్పాడని వివరించాడు. అది చాలా సరదాగా జరిగిందని మురిసిపోతూ శ్రేయస్ చెప్పాడు. నిజానికి తొలి వన్డే ముందు రోజు రాత్రి, ఎలాగూ తను తుదిజట్టులో లేనని తెలిసి, మూవీ చూడటంలో శ్రేయస్ మునిగి పోయాడట. ఆ సమయంలో సడెన్ గా రోహిత్ కాల్ చేసి, కోహ్లీ మోకాలిలో వాపు వచ్చిందని, అతను గాయపడటంతో, తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నట్లు చెప్పినట్లు పేర్కొన్నాడు. దీంతో వెంటనే టీవీ కట్టేసిన శ్రేయస్ తర్వాతి రోజు మ్యాచ్ కు సిద్ధమయ్యాడు. ఇది చాలా ఫన్నీగా జరిగిందని పేర్కొన్నాడు. ఇలాగే గతేడాది కూడా ఒక సన్నివేశం జరిగిందని గుర్తు చేశాడు. గాయం కారణంగా తనకు విశ్రాంతినిస్తే తన స్థానంలో వచ్చిన ప్లేయర్ సెంచరీ చేశాడని పేర్కొన్నాడు. ఇక తొలి వన్డేలో శ్రేయస్ బ్యాటింగ్ కు దిగినప్పుడు ఇండియా కాస్త ఒత్తిడిలో ఉంది. అప్పటికే ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ వికెట్లు కోల్పోవడంతో 19/2తో తీవ్రమైన ఒత్తిడిలో నిలిచింది. ఈ దశలో మరో వికెట్ పడిపోతే, ఇంగ్లాండ్ చేతుల్లోకి మ్యాచ్ వచ్చేదే. అయితే ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన శ్రేయస్.. ఉగ్రరూపం దాల్చాడు. రావడం రావడంతోనే ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు సిక్సర్లు, తొమ్మిది ఫోర్లతో మెరుపు వేగంతో అర్ధ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా 59 పరుగులు చేసి జట్టును కాస్త సురక్షిత పరిస్థితుల్లో నిలిపాడు. తన ఇన్నింగ్స్ పై ఆనందం వ్యక్తం చేశాడు. సహజ శైలిలో ఆడుతూ, బంతిని గ్యాపులోకి పంపించానని పేర్కొన్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టులో 140ం వేగంతో బంతులు విసిరే బౌలర్లు ఉన్నారని, అందుకే కాస్త జాగ్రత్తగా ఆడినట్లు పేర్కొన్నారు. ఇక దేశవాళీల్లో ఆడటం తన ఆటతీరును మెరుగుపర్చిందని పేర్కొన్నాడు. గతేడాది మొత్తం దేశవాళీల్లో ఆడటంతో ఫిట్ నెస్ తో పాటు అప్రోచ్ మారిందని చెప్పుకొచ్చాడు. నెట్ లో కూడా కఠోర శ్రమ చేయడం పనికొచ్చిందని వ్యాఖ్యానించాడు. ఇక తొలి వన్డేలో ఇంగ్లాండ్ కు శుభారంభం లభించినా యూజ్ చేసుకోలేకపోయింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ధాటిగా ఆడటంతో ఒక దశలో 75/0తో నిలిచింది. ఈ దశలో సాల్ట్ ను శ్రేయస్ రనౌట్ చేయడం మ్యాచ్ ను మలుపు తిప్పింది. ఆ తర్వాత వరుస విరామాల్లో భారత పేసర్లు వికెట్లు తీయడంతో మ్యాచ్ ఇండియా చేతుల్లోకి వచ్చింది. అయితే తను రనౌట్ గురించి ఆలోచించలేదని తెలిపాడు. సాల్ట్ కొట్టిన బంతిని బౌండరీకి వెళ్లకుండా అడ్డుకుని, వెంటనే కీపర్ వైపు బంతిని విసిరానని పేర్కొన్నాడు. అయితే మూడో పరుగుకు ప్రయత్నించి అయ్యర్ త్రోకు సాల్ట్ రనౌటయ్యాడు. అక్కడి నుంచి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కుదుపునకు గురై, కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. భారత్ టార్గెట్ ను 38.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ (87) తుదికంటా నిలిచి జట్టును విజయం దిశగా నడిపించాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ లో 1-0తో ఇండియా ఆధిక్యంలో ఉంది. తర్వాత వన్డే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది.

## ఉస్మాన్ ఖవాజా అరుదైన ఘనత

**35 ఏళ్లు దాటిన తర్వాత 3000 పరుగుల మార్క్**
**తొలి ఆసీస్ బ్యాటర్‌గా ఖవాజా రికార్డు**

ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ లో అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసుపైబడిన క్రికెటర్లలో అత్యధిక పరుగులు సాధించిన తొలి ఆసీస్ బ్యాటర్ గా రికార్డుకెక్కాడు. అంటే టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసు దాటిన తర్వాత 3000 పరుగుల మార్క్ ను టచ్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో 35 లేదా అంతకుమించిన వయసులో ఏ క్రికెటర్ కూడా 3 వేల పరుగుల మార్క్ ను టచ్ చేయలేదు. రీసెంట్ గా ముగిసిన తొలి టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీతో (232) మెరిశాడు. తద్వారా ఆసీస్ తరఫున డాన్ బ్రాడ్‌మన్ తర్వాత అత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ చేసిన క్రికెటర్ గా నిలిచాడు. ఖ్వాజా 38 ఏళ్ల 43 రోజుల వయసులో.. తన కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీని బాదాడు. ఈ మ్యాచ్ లో శ్రీలంకపై ఆస్ట్రేలియా భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం లంకతో జరుగుతోన్న రెండో మ్యాచ్ లో ఉస్మాన్ ఖ్వాజాతో పాటు నాథన్ లియోన్ కూడా ఓ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా ఖండంలో.. టెస్టుల్లో 150కి పైగా వికెట్లు పడగొట్టిన తొలి నాన్ - ఆసియన్ బౌలర్‌గా నిలిచాడు.




## గంభీర్‌తో రోహిత్ మంతనాలు..

ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్ లో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్ధ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్థం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే అవకాశముంది. ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో నాట పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.





## ఫోన్ పోగొట్టుకున్న పాక్ క్రికెటర్ బాబర్ అజామ్

పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ ఐసీసీ టోర్నీ కోసం అన్ని జట్లూ ముమ్మరంగా సిద్ధమవుతున్నాయి. ఆతిథ్య పాకిస్థాన్ జట్టు కూడా ప్రాక్టీస్?లో బిజీగా ఉంది. ఈ క్రమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ బాబర్ అజామ్?కు చేదు అనుభవం ఎదురైంది. ఇంతకీ ఏం జరిగిందంటే? బాబర్ అజామ్ ఫోన్ పోయింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అతడు వెల్లడించాడు. "నా ఫోన్ పోయింది. కాంటాక్ట్స్ కూడా పోయాయి. ఫోన్ దొరికిన తర్వాత అందరికీ మళ్లీ అందుబాటులోకి వస్తాను" అంటూ బాబర్ ట్వీట్ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నద్ధమవుతున్న సమయంలో బాబర్ అజామ్?కు ఈ షాక్ తగిలింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బాబర్ సహా పాకిస్థాన్ జట్టు సన్నద్ధమవుతోంది. లాహోర్?లో వార్మప్ మ్యాచ్?లు ఆడుతోంది. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా, కివీస్?తో కలిసి ముక్కోణపు సిరీస్?లో పాక్ ఆడనుంది. ఈ సిరీస్ ఫిబ్రవరి 8 నుంచి లాహోర్‌లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్?లోనూ రాణించాలని పాక్ ప్లేయర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ బాబర్ అజామ్?కు చాలా కీలకం. ఇటీవల కాలంలో బాబర్ వరుసగా విఫలమవుతున్నాడు. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టుల్లో మూడు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించి జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకోవాలని బాబర్ యోచిస్తున్నారు. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి సమయం దగ్గర పడుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం అవ్వనుంది. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్లను ప్రకటించేశాయి. ఫిబ్రవరి 11 వరకు టీమ్ లలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉంది. మరోవైపు, ఈ టోర్నీలో భారత్ మ్యాచ్ లన్నీ దుబాయ్?లోనే జరగనున్నాయి. భారత్ ముందంజ వేస్తే తొలి సెమీఫైనల్ కూడా దుబాయ్?లోనే జరగనుంది. అందులోనూ గెలిస్తే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. కాగా, ఫిబ్రవరి 23న భారత్- పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది.

## అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించు

**యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి**
**రోహిత్ శర్మపై పెరుగుతున్న విమర్శలు**

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కోసం పరిస్థితులు మరింత క్లిష్టంగా మారుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండడంతో, భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడు వన్డేలు ఒక విధంగా ఆ టోర్నమెంట్‌కు ప్రాక్టీస్ మ్యాచులుగా భావించబడుతున్నాయి. అయితే, ఈ సిరీస్‌లో తొలి వన్డేలో రోహిత్ శర్మ పూర్తిగా నిరాశపరిచాడు. నాగ్‌పూర్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 7 బంతుల్లో 2 పరుగులు చేసి నిర్లక్ష్యంగా అవుట్ అయ్యాడు. ఇప్పటికే కొంత కాలంగా తన ఫామ్‌ను కోల్పోయిన రోహిత్, మరోసారి తక్కువ స్కోర్‌కే పెవిలియన్‌కు చేరడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు అతని ఆటతీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది నెటిజన్లు రోహిత్ ఇక తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించాలని, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ టెస్టుల్లో నే కాదు వన్డే ఫార్మాట్‌లో అతని బ్యాటింగ్ ఫామ్ కొంతకాలంగా దారుణంగా ఉంది. గత కొన్ని నెలలుగా అతని బ్యాటింగ్‌లో స్థిరత్వం లేకపోవడం వల్ల, అభిమానుల్లో అతనిపై నమ్మకం తగ్గినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా, ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను నిరాశపరిచిన తీరు, వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు పరంగా ఆందోళన కలిగించే అంశంగా మారింది. మ్యాచ్ వివరాలకు వస్తే, భారత్ 249 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (15 పరుగులు, 22 బంతుల్లో) మరియు రోహిత్ శర్మ కలిసి కేవలం 19 పరుగుల భాగస్వామ్యాన్ని మాత్రమే అందించారు. 4.3 ఓవర్లో జోఫ్రా ఆర్చర్ జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపగా, ఆపై 5.2 ఓవర్లో సాఖిబ్ మహ్మూద్ రోహిత్‌ను అవుట్ చేశాడు. అయితే, రోహిత్ త్వరగా అవుట్ అయినప్పటికీ, శుభ్‌మన్ గిల్ (52) మరియు శ్రేయస్ అయ్యర్ (59) అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో టీమిండియాకు విజయాన్ని అందించారు. చివరకు, అక్షర్ పటేల్ (52) కూడా మెరుగైన ఇన్నింగ్స్ ఆడి, భారత జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్ తర్వాత, రోహిత్ శర్మపై విమర్శలు మళ్లీ పెరిగాయి. అతని ఫామ్ కోల్పోవడం వల్ల జట్టుపై ఎంతవరకు ప్రభావం పడుతుందో అనేది అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది.

# స్మిత్ కెరీర్‌లో 36వ టెస్ట్ సెంచరీ

ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మరోసారి సెంచరీతో చెలరేగాడు. లేటు వయసులో రికార్డులు బ్రేక్ చూస్తూ.. దిగ్గజాలకు బిగ్ షాక్ ఇస్తున్నాడు. గాలేలో జరుగుతున్న రెండో టెస్టులో స్మిత్ 191 బంతుల్లో సెంచరీ చేశాడు. స్మిత్ కెరీర్‌లో ఇది 36వ టెస్ట్ సెంచరీ. గాలెలో జరిగిన తొలి టెస్టులో స్మిత్ కూడా సెంచరీ సాధించాడు. అతను ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేశాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ అనేక కీలక మైలురాళ్లను సాధించాడు. టెస్టుల్లో సెంచరీలు సాధించిన వారిలో రాహుల్ ద్రవిడ్, జో రూట్‌లను సమం చేశాడు. ఈ ఇద్దరు దిగ్గజాలు టెస్టుల్లో 36 సెంచరీలు సాధించారు. ఇది మాత్రమే కాదు, స్మిత్ ఇప్పుడు అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన రోహిత్‌ను సమం చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతను 48 సెంచరీలు చేశాడు. ఇండియా-ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు స్టీవ్ స్మిత్ సెంచరీ కోసం ఆరాటపడ్డాడు. ఈ ఆటగాడు 12 టెస్టుల్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. స్మిత్ సెంచరీ 32 వద్దే నిలిచిపోయింది. కానీ, భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను ఫామ్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడు గత ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు 50 రోజుల్లో 32 నుంచి 36 టెస్ట్ సెంచరీలను చేరుకున్నాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ రికీ పాంటింగ్, అలన్ బోర్డర్ వంటి దిగ్గజాలను అధిగమించాడు. ఆసియా గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా అతను నిలిచాడు. ఈ ఆటగాడు ఆసియాలో ఆడిన 43 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు చేశాడు. ఆసియాలో బోర్డర్ 6 సెంచరీలు, పాంటింగ్ 5 సెంచరీలు సాధించారు. ఆసియాలో అత్యధిక పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా స్టీవ్ స్మిత్ నిలిచాడు. అతను 1889 పరుగులు చేసిన రికీ పాంటింగ్‌ను అధిగమించాడు. ఆస్ట్రేలియాలో తన టెస్ట్ కెరీర్‌లో స్టీవ్ స్మిత్ అత్యధికంగా 18 సెంచరీలు చేశాడు. ఇది కాకుండా, అతను ఇంగ్లాండ్‌లో 8 టెస్ట్ సెంచరీలు చేశాడు. ఈ లెజెండ్ శ్రీలంకలో 4 సెంచరీలు చేశాడు. భారత గడ్డపై స్మిత్ 3 సెంచరీలు చేశాడు. అతను న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లలో ఒక్కొక్క సెంచరీ సాధించాడు.



# విశ్వజి



# బ్యూటీ గ్రీన్ టీ

ఆరోగ్యానికే కాదు అందాన్ని పెంచడంలోనూ గ్రీన్ టీ కీలకంగా వ్యవహరిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బయాటిక్ గుణాలు చర్మాన్ని కాంతిమంతంగా చేయడానికి ఉపయోగపడతాయి. జుట్టు సంరక్షణలోనూ గ్రీన్ టీ అద్భుతంగా పనిచేస్తుంది. గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్, టానిన్స్ కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించడంలో సాయపడతాయి. గ్రీన్ టీ లోని విటమిన్ కె.. రక్తప్రసరణ సజావుగా జరిగేలా చేస్తుంది. వాడేసిన గ్రీన్ టీ బ్యాగులను అరగంటపాటు ఫ్రిజ్‌లో పెట్టి కళ్లపై పది నిమిషాలు ఉంచుకోవాలి. రోజుకి రెండుసార్లు ఇలా చేస్తే చక్కని ఫలితం ఉంటుంది. ముఖంపై ముడతలను మటుమాయం చేయడానికి కూడా గ్రీన్ టీ బాగా పనిచేస్తుంది. రెండు స్పూన్ల పెరుగు, చిటికెడు పసుపు, అర టీస్పూన్ గ్రీన్ టీ పొడి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా తరచుగా చేయడం వల్ల ముఖం నిగారిస్తుంది. గ్రీన్ టీ లోని యాంటీ ఏజింగ్ గుణాలు చర్మంపై ముడతలను తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. ముఖం మీది మొటిమలు, వాటి వల్ల వచ్చిన మచ్చలను తగ్గించడంలో గ్రీన్ టీ ప్రభావవంతంగా పనిచేస్తుంది. అర కప్పు గ్రీన్ టీ పొడిలో తగినన్ని నీళ్లు పోసి పేస్టులా చేసుకుని ముఖం, మెడ చుట్టూ ప్యాక్‌లాగా వేసుకోవాలి. బాగా ఆరిన తర్వాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. వారానికి రెండు సార్లు చేస్తే ముఖంపై ఉన్న మృతకణాలు తొలిగిపోయి మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం మెరుస్తుంది.

# ఇవి తింటే మీ జుట్టు చాలా బలంగా మారుతుంది.. బట్టతల కూడా రాదు..



జుట్టు వత్తుగా బాగా పెరగడానికి మనం రకరకాలు నూనెలు, ష్యాంపూలు, డైలు వాడతాము. కొన్ని సందర్భాల్లో కెమికల్స్‌ను ఉపయోగిస్తాము. అవి మన జుట్టుకు హానికరమని తెలిసినా అలాగే చేస్తుంటాం. దీని వల్ల జుట్టు పలచబడిపోవడమో, ఊడిపోవడమో జరుగుతుంది. వత్తైన జుట్టుకోసం ప్రయోగాలు చేస్తే ఉన్నది కాస్తా ఊడింది అన్నట్లు జుట్టు ఊడిపోతుంది. తినే ఆహారంలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటే జుట్టు వత్తుగా వస్తుంది. మార్కెట్లు దొరకినదల్లా తలకు పెట్టుకోకుండా యాంటీ ఆక్సిడెంట్లు బాగా ఉన్న ఆహారాన్ని తీసుకోండి. ఆ ఆహారాలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. స్ట్రాబెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయ్. మార్కెట్లో వీటి ప్యాకింగ్ కూడా సురక్షితంగా ఉంటుంది. ఇందులో వైటమిన్ సితో పాటు జుట్టు నిగనిగ మెరవడానికి కారణమయ్యే సిలికా అనే పోషకం ఉంటుంది. గుడ్లలో బయోటిన్, ప్రొటీన్, కోలిన్, ఐరన్, వైటమిన్ ఏ, వైటమిన్ డి, వైటమిన్ బి12, లుటెయిన్, జ్జియక్సన్‌తిన్, యాంటియాక్సిడెంట్లు ఉంటాయ్. ఈ పోషకాలే జుట్టును బలంగా చేస్తుంది. రోజుకు కనీసం ఓ గుడ్డు తినేట్లుగా మిమ్మల్ని మీరు రెడీ చేసుకోండి. క్యారెట్లు క్యారెట్లలో వైటమిన్ ఏ మాత్రమే కాకుండా జుట్టు ఊడిపోకుండా సిబమ్ ను ఉత్పత్తి చేస్తుందని పరిశోధకులు వైద్యులు చెబుతున్నారు. ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపే హీట్ స్ట్రోక్ లక్షణాలు డ్రైఫ్రూట్స్ పల్లీలు, కాజూ, బాదాం, అవిస గింజెలు కూడా జుట్టు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుంది. ఇందులో ఉండే వైటమిన్ ఏ జుట్టుకు మంచిది. యాంటీ ఆక్సిడెంట్లు కూడా చాలా ఉంటాయ్. మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే మీ భాగస్వామితో కలిసి ఈ పని చేయండి, వారు రోజంతా హ్యాపీగా ఉంటారు ఆకుకూరలు ఆకుకూరల్లో చాలా పోషకాలు ఉంటాయ్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫోలేట్, ఐరన్, వైటమిన్ ఏ, వైటమిన్ సి కూడా ఉండడం వల్ల జుట్టు ధృడంగా మారుతుంది. డార్క్ చాక్లెట్లు డార్క్ చాక్లెట్లలో 70 శాతం కాకావో జుట్టు ఎదుగుదలకు బాగా దోహదపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వీటితోపాటు పొటాషియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం కూడా ఉండడం వల్ల జుట్టు వత్తుగా బలంగా మారుతుంది. బ్లూబెర్రీలు బ్లూబెర్రీస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జుట్టును చుండ్రు వల్ల వచ్చే నష్టాన్ని నివారిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. చిలగడదుంపలు చిలగడదుంపల్లో ఉండే వైటమిన్ కె, బీటా కెరోటిన్ జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతుంది. చుండ్రు ఇతర ఇన్‌ఫెక్షన్లు రాకుండా కూడా చేస్తుంది.


# ఇంట్లో ప్రిపేరయ్యి విజేతల వీడియోలు చూసి

యు.పి.ఎస్.సి. 2023 ఫలితాల్లో టాప్ 25 ర్యాంకుల్లో 10 మంది మహిళా అభ్యర్థులున్నారు. భిన్న జీవనస్థాయుల నుంచి వీరంతా మొక్కవోని పట్టుదలతో పోరాడి ఇండియన్ సివిల్ సర్వీసుల్లో సేవలు అందించేందుకు ఎంపికయ్యారు. 18వ ర్యాంకు సాధించిన 23 ఏళ్ల వార్ధా ఖాన్ సివిల్స్ కల కోసం కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలి పెట్టింది. సొంతగా ఇంట్లో ప్రిపేర్ అవుతూ గతంలో ర్యాంక్ సాధించిన విజేతలతో స్ఫూర్తిపొందింది. నోయిడాలోని ఆమె ఇలాకా ఇప్పుడు సంతోషంతో మిఠాయిలు పంచుతోంది. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతుండగా వార్ధా ఖాన్‌ను 'మాక్ ఇంటర్వ్యూ'లో ఒక ప్రశ్న అడిగారు 'నువ్వు సోషియాలజీ చదివావు కదా. సమాజంలో మూడు మార్పులు తేవాలనుకుంటే ఏమేమి తెస్తావు' అని. దానికి వార్ధా ఖాన్ సమాధానం 1.స్త్రీల పట్ల సమాజానికి ఉన్న మూస అభిప్రాయం మారాలి. వారికి అన్ని విధాల ముందుకెళ్లడానికి సమానమైన అవకాశాలు కల్పించగల దృష్టి అలవడాలి. 2. దేశ అభివృద్ధిలో గిరిజనులకు అన్యాయం జరిగింది. వారి సంస్కృతిని గౌరవిస్తూనే వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలి. 3. దేశానికి ప్రమాదకరంగా మారగల మత వైషమ్యాలను నివారించాలి. 'నా మెయిన్ ఇంటర్వ్యూ కూడా ఇంతే ఆసక్తికరంగా సాగింది' అంటుంది వార్ధా. నోయిడాకు చెందిన వార్ధా ఖాన్ రెండో అటెంప్ట్‌లోనే సివిల్స్‌ను సాధించింది. 18వ ర్యాంక్ సాధించి సగర్వంగా నిలుచుంది. ఇంటి నుంచి చదువుకుని.. వార్ధాఖాన్‌ది నోయిడాలోని వివేక్ విహార్. తండ్రి తొమ్మిదేళ్ల క్రితం చనిపోయాడు. చిన్నప్పటి నుంచి చదువులో చాలా ప్రతిభ చూపిన వార్ధా వక్తృత్వ పోటీల్లో మంచి ప్రతిభ చూపేది. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ చేసింది. ఆ వెంటనే కార్పొరేట్ సంస్థలో ఉద్యోగానికి చేరినా ఆమెకు అది సంతృప్తి ఇవ్వలేదు. ప్రజారంగంలో పని చేసి వారికి సేవలు అందించడంలో ఒక తృప్తి ఉంటుందని భావించి సివిల్స్‌కు ప్రిపేర్ అవసాగింది. అయితే అందుకు నేరుగా కోచింగ్ తీసుకోలేదు. కొన్ని ఆన్‌లైన్ క్లాసులు, ఆ తర్వాత సొంత తర్ఫీదు మీద ఆధారపడింది. అన్నింటికంటే ముఖ్యం గతంలో ర్యాంకులు



సాధించిన విజేతల వీడియోలు, వారి సూచనలు వింటూ ప్రిపేర్ అయ్యింది. 'సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యేటప్పుడు ఆందోళన, అపనమ్మకం ఉంటాయి. విజేతల మాటలు వింటే వారిని కూడా అవి వేధించాయని, వారూ మనలాంటి వారేనని తెలుస్తుంది. కనుక ధైర్యం వస్తుంది' అని తెలిపింది వార్ధాఖాన్. ఏకాంతంలో ఉంటూ 'సివిల్స్‌కి ప్రిపేర్ అవ్వాలంటే మనం లోకంతో మన సంబంధాలు కట్ చేసుకోవాలి. నాకు నలుగురితో కలవడం, మాట్లాడటం ఇష్టం. కాని దానివల్ల సమయం వృథా అవుతుంది. సివిల్స్‌కు ప్రిపేర్ అయినన్నాళ్లు ఇతరులతో కలవడం, సోషల్ మీడియాలో ఉండటం అన్నీ మానేశాను. అయితే మరీ బోర్ కొట్టినప్పుడు ఈ సిలబస్ ఇన్నిగంటల్లో పూర్తి చేయగలిగితే అరగంట సేపు ఎవరైనా ఫ్రెండ్‌ని కలవొచ్చు అని నాకు నేనే లంచం ఇచ్చుకునేదాన్ని. అలా చదివాను' అని తెలిపిందామె. పది లక్షల మందిలో.. 2023 యు.పి.ఎస్.సి పరీక్షల కోసం 10,16,850 మంది అభ్యర్థులు అప్లై చేస్తే వారిలో 5,92,141 మంది ప్రిలిమ్స్ రాశారు. 14,624 మంది మెయిన్స్‌లో క్వాలిఫై అయ్యారు. 2,855 మంది ఇంటర్వ్యూ వరకూ వచ్చారు. 1,016 మంది ఎంపికయ్యారు. వీరిలో 664 మంది పురుషులు 352 మంది స్త్రీలు. ఇంత పోటీని దాటుకుని వార్ధా ఖాన్ 18 వ ర్యాంకును సాధించిందంటే ఆమె మీద ఆమెకున్న ఆత్మవిశ్వాసమే కారణం. 'మిమ్మల్ని మీరు మోసం చేసుకోకుండా కష్టపడితే కచ్చితంగా సివిల్స్ సాధించవచ్చు' అని తెలుపుతోందామె. 'గ్లోబల్ వేదిక మీద భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియచేసి దౌత్య సంబంధాల మెరుగులో కీలక పాత్ర పోషించడమే నా లక్ష్యం' అంటోంది వార్ధా.

# లివర్ వ్యాధి లక్షణాలు ఇవే.. వెంటనే అప్రమత్తం కావాలి..




గుండెతో పాటు కాలేయ వ్యాధులు కూడా ఈ మధ్య క్రమంగా పెరిగిపోతున్నాయ్. కాలేయం వ్యాధికి సంబంధించిన లక్షణాలు మొదట్లో బయటపడవు. సమస్య తీవ్రమవుతేనే కాలేయం దెబ్బతిన్నదని మనకు తెలుస్తుంది. లివర్‌పై కొవ్వు పేరుకుపోయయినా రోగికి తెలియకుండానే తీవ్రమవుతుంది. కాని కొన్ని లక్షణాలు ద్వారా లివర్ వ్యాధిని పసిగట్టువచ్చు. లివర్ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయో చూద్దాం. లివర్ వ్యాధి లక్షణాలు తీవ్రమైన అలసట ఈరోజు రాశి ఫలాలు: ఈ రాశుల వారు డబ్బు విషయాల గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. లివర్‌కు సంబంధించిన ఏదైనా వ్యాధి సోకినప్పుడు ముందుగా తీవ్రమైన అలసటకు లోనవుతారు. విశ్రాంతి తీసుకున్నా సరే మీరు నిరంతరాయంగా అలసటకు గురౌతారు. ఆకలి లేకపోవడం వ్యాధిసోకే ముందు వరకు మీకు తినడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా లేక మీరు ఆహారప్రియులైనప్పటికీ మీకు ఒక్కసారిగా ఆకలివేయడం అనిపించదు. మీకు ఏదీ తినాలని అనిపించదు, ఆకలి పూర్తిగా చచ్చిపోతుంది. దీనివల్ల మీరు క్రమంగా బరువు తగ్గి లివర్ వ్యాధులు తీవ్రమౌతాయ్. ఇవి తింటే మీ జుట్టు చాలా బలంగా మారుతుంది.. బట్టతల కూడా రాదు.. వికారం, వాంతులు వికారం, వాంతులు ఎక్కువౌతాయ్. భోజనం చేసిన వెంటనే మీకు వాంతులు అయ్యేట్లు అనిపించి తరువాత వాంతులు అవుతాయ్. ఇలా వాంతులు పెరిగిపోతాయ్. కడుపు కుడివైపు నొప్పి అశ్విని నక్షత్రంలో శుక్ర సంచారం ఈ రాశుల వారికి నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.. మద్యం ఎక్కువ సేవించిన వారిలో లివర్ వ్యాధులు వస్తాయంటారు. కానీ మద్యం సేవించిన వారిలో కూడా లివర్‌పై కొవ్వు పెరిగి అనారోగ్యానికి గురౌతారు. లివర్ పై కొవ్వు పెరిగితే కడుపు కుడివైపులో మంట, నొప్పి లాంటి లక్షణాలు ఉంటాయ్. కడుపు, కాళ్లు ఉబ్బిపోవడం లివర్ దెబ్బతిన్నప్పుడు అది సరిగ్గా పనిచేయక నీటిని నిల్వ చేసుకుంటుంది. అప్పుడు కడుపు, కాళ్లు వాచి ఉబ్బిపోతాయ్. ఈ లక్షణం కూడా లివర్ వ్యాధికి గురౌనట్లు తెలుసుకోవచ్చు. జాండిస్ కళ్లు, చర్మం పచ్చపడిపోవడం కూడా లివర్ వ్యాధికి లక్షణాలుగా చెప్పుకోవచచు. ఇలాంటి లక్షణాలు వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. మూత్రం రంగులో మార్పు మూత్రం రంగు సాధారణంగా నీళ్లలా కాకుండా ఎక్కువ పచ్చగా లేదా వేరే రంగులో గనక వస్తే లివర్‌కు సంబంధించిన వ్యాధిలా పరిగణించవచ్చు. చర్మంపై దద్దుర్లు చర్మంపై దద్దురు రావడానికి చాలా కారణాలుంటాయ్. నీళ్లు పడకపోయినా, లేక డస్ట్ ఎలర్జీ వల్ల కూడా చర్మంపై దద్దువస్తాయ్. అయితే ఈ లక్షణం కూడా లివర్ వ్యాధిని సూచిస్తుంది. ఈ ఒక్కలక్షణమే కాకుండా పై ఉన్న లక్షణాలతో పాటు చర్మంపై దద్దుర్లు వస్తే కూడా లివర్ వ్యాధిగా పరిగణించవచ్చు. హార్మోనల్ ఇంబాలెన్స్ లివర్ దెబ్బతింటే హార్మోనల్ స్థాయిల్లో కూడా మార్పులు వస్తాయ్. అప్పుడు జుట్టు రాలడం, మొటిమలు రావడం జరుగుతుంది. శరీరంలో హార్మోన్లు పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. తలనొప్పి తలనొప్పి రావడం సహజం కానీ లివర్ వ్యాధి సోకిన వారిలో క్రోనిక్ తలనొప్పి వస్తుంది. సాధారణ తలనొప్పి ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుంది. కానీ ఈ కేసులో తరచుగా తలనొప్పి వస్తుందంటే అది లివర్‌కు సంబంధించిన సమస్యగా చూడవచ్చు. మలబద్దకం లివర్ దెబ్బతిన్నప్పుడు అది సరిగ్గా పనిచేయని సందర్భంలో జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. తిన్న ఆహారం కూడా కడుపులో సరిగ్గా జీర్ణం కాక మలబద్దకం వచ్చే అవకాశం ఉంటుంది. సాధారణ చిట్కాలు పాటించినా కూడా మలబద్దకం తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

## కొంచెం శ్రద్ధ ఉంటే చాలు..

# టెర్రస్ మీదే బోలెడన్ని మొక్కలు



డాక్టర్ అన్ను రాఠీ. ఇల్లు...ఔషధాల హరివిల్లు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ రాస్తూ... ఆరోగ్యంగా ఉండాలంటే కాఫీ, టీ లతో రోజును మొదలు పెట్టకండి' అని చెబితే ఆ కఠోరమైన సూచనను జీర్ణించుకోవడం కొంచెం కష్టమే. డాక్టర్ ముందు బుద్ధిగా తలూపుతాం. పాటిస్తామని గొంతులో నిజాయితీని ధ్వనింపచేస్తూ బదులిస్తాం. మరునాడు తెల్లవారి కాఫీ%-%టీలు తాగిన తర్వాతగానీ ముందురోజు డాక్టర్‌కు ఇచ్చిన మాట గుర్తు రాదు. ఇదంతా మన బ్రెయిన్ మనతో ఆడుకునే ఆటలో భాగం. అయితే ఈ డాక్టర్ మాత్రం టీ వద్దనే వద్దని చెప్పనే చెప్పరు. 'హాయిగా టీ తాగండి. దేహానికి హాయినిచ్చే తాజా ఔషధ ఆకులతో చేసిన టీని తాగండి' అంటూ ఒక పెద్ద జాబితానే సూచిస్తారు. అవన్నీ ఇంట్లో సాధ్యమే అంటూ తన ఇంటి టెర్రస్‌ను చూపిస్తారీ ఉత్తరాఖండ్ డాక్టర్ అన్ను రాఠీ. ఆమె టెర్రస్ మీద 1500 అడుగుల విస్తీర్ణం కలిగిన టెర్రస్ మీద మిరియాలు, యాలకుల చెట్లతో సహా 400 మొక్కలను పెంచుతున్నారు. అందులో పండ్లు, కూరగాయలతో పాటు అశ్వగంధ, తులసి, ఆరెగానో, పసుపు, మిరియాలు, కుంకుమ పువ్వు, లవంగాలు, జాజికాయ, సోంపు, మెంతులు, బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, ఇంగువ, మిర్చి, కొత్తిమీర, కలోంజి (నల్ల జీలకర్ర) వంటి 15 రకాల ఔషధ మూలికల మొక్కలున్నాయి. ఏడాదంతా సీజనల్‌గా వచ్చే అనేక అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే... ఆయా కాలాల్లో ప్రకృతి ఇచ్చిన ఔషధాలను ఆహారంగా తీసుకోవాలని చెబుతున్నారు 36 ఏళ్ల అన్నురాఠీ. నేర్చుకోండి... పచ్చగా పెంచుకోండి! "మనదేశంలో వాతావరణం వైవిధ్యంగా ఉంటుంది. ప్రదేశాలు, కాలాలను బట్టి ఆయా నేలల్లో కొన్ని ప్రత్యేకమైన జాతులు విస్తరిస్తుంటాయి. వాటికి అనువైన పరిస్థితులను అంచనా వేయగలిగితే వాటన్నింటినీ ఒకే చోట పెంచవచ్చు. కొత్తిమీర, మిరియాలు, జీలకర్రలను పెంచాలంటే అక్టోబర్-నవంబర్ నెలల్లో నారు పోయాలి. పసుపును మే-జూన్ నెలల్లో నాటాలి. నాటడం నుంచి ప్రతి దశనూ ఆస్వాదించాలంటే అలా చేయవచ్చు. గార్డెనింగ్‌లో అనుభవం లేని వాళ్లు మాత్రం నారుమడిలో గింజలు చల్లడం నుంచి మొదలు పెట్టకుండా నర్సరీ నుంచి నారు మొలకలను కొనుక్కోవడం మంచిది. మిరియాలు, యాలకుల వంటి వాటిని నాటేముందు రాత్రంతా నానబెట్టాలి. జీలకర్ర, మెంతులు, ఆవాలను నానబెట్టాల్సిన అవసరం లేదు. అలాగే నాటే పంటల కాల వ్యవధిని కూడా గమనించుకోవాలి. కొత్తిమీర రెండు వారాల్లో చేతికొస్తుంది, మెంతికి నాలుగు రోజులు చాలు. జీలకర్ర నారు 45 రోజులు తీసుకుంటుంది. ముందుగా ఒక కప్పులో నారు పోసి మొలకలు వచ్చిన తర్వాత ఆ నారు తీసి పెద్ద కుండీలు లేదా ట్రేలలో నాటాలి. ఈ ట్రేలను ఓ వారం రోజుల పోటు నీరెండలో ఉంచి ఆ తర్వాత ఎండలోకి మార్చాలి. జీలకర్ర, కొత్తిమీర (ధనియాలు రావడానికి) పంట రావడానికి ఐదు నెలలు పడుతుంది. మిరియాలు మూడేళ్లు, యాలకులు ఐదేళ్ల సమయం తీసుకుంటాయి. మొక్కలు పెంచడంలో మట్టిని పరిశీలించుకోవడం చాలా ముఖ్యం. మనం ఉన్న ప్రదేశంలో లభించే మట్టి స్వభావాన్ని గమనించుకోవాలి. మట్టిని పట్టుకుని ముద్ద చేసినప్పుడు సులభంగా బంతి ఆకారం వస్తే ఆ మట్టి జిగురుగా ఉన్నట్లు. అందులో 20 శాతం



ఇసుక, 30 శాతం ఆవుపేడ, వేప పిప్పి కల?లి. ఇలా తయారు చేసుకున్న మట్టిలో నాటిన మొక్కలకు తరచు ఎరువులు వేయాల్సిన అవసరం ఉండదు. పంటకోతకు రావడానికి రెండువారాల ముందు వర్మీ కంపోస్టు వేస్తే సరిపోతుంది. నేనున్నది గంగా నది%-%యమునా నదికి మధ్య విస్తరించిన నేల. ఇక్కడ మట్టి... మొక్కలు పెరగడానికి అనువుగా ఉంటుంది. కాబట్టి ప్రత్యేకమైన జాగ్రత్తలేవీ అవసరం లేదు. వంటగది వ్యర్థాలనే ఎరువుగా వేస్తున్నాను. వీటన్నింటినీ సొంతంగా పెంచుకోవడం అసాధ్యమేమీ కాదు. కొంత సమయం, మరికొంత శ్రద్ధ ఉంటే చాలు. ఉదయాన్నే అరలీటరు నీటిలో తులసి, మెంతితోపాటు నచ్చిన తాజాఆకులను వేసుకుని పావు లీటరు అయ్యే వరకు మరిగించి రుచి కోసం తేనె కలుపుకుని తాగడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యం కోసం ప్రయాస పడాల్సిన అవసరమే ఉండదు. ఇంట్లోనే ఫార్మసీ, మీరే వైద్యులు" అని ఆరోగ్యం కోసం ఔషధాలను కప్పులో పోసి ఇస్తున్నారు డాక్టర్ అన్ను రాఠీ.

# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి నిప్పు

## జగన్ 30 ఏళ్ల అధికార వ్యాఖ్యలు పైపై పూతలే

## ప్రజలు ఇప్పుడే నమ్మడం కొంచె కష్టమే



అమరావతి : వైసిపి నుంచి విజయసాయి నిష్క్రమణ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. రాజకీయాల్లో నిబద్ధత ఉండాలంటూ జగన్ వ్యాఖ్యలు చేశారు. మరో 30 ఏల్లు ఇక తమదే అధికారం అని నమ్మిస్తున్నారు. జగన్‌ను ప్రజలు నమ్ముతున్నారనడానికి మరో నాలుగేళ్లు పడుతుంది. అప్పటికి పరిస్థితితులు ఎలా ఉంటాయన్నది చూడాలి. ఈ లోగా అవినీతి కేసులు వెంటాడుతాయి. కాకినాడ పోర్టు విషయంలో జరిగిన అక్రమాల కేసులో విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కేసుల వల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేసినట్లుగా క్షేత్రస్థాయిలో ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో విడిచిపోతున్నారని, 'పదవులూ ఆస్తులూ మీకూ, కేసులు మాకా?' అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయినా సరే, విజయసాయి రెడ్డి విషయంలో నాయకులనుంచి కార్యకర్తలవరకూ ఎవరూ సానుభూతి ప్రకటించడం లేదు. వైసిపిలో విజయసాయికన్నా ముందే రాజ్యసభ సభ్యులుగా ఉన్న మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల నానీల తర్వాత ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా రాజీనామా చేశారు. ముందు ముగ్గురు రాజీనామాల్లో అంత ప్రత్యేకత ఏమీ లేకపోయినా స్వయం ప్రకటిత జగన్ ఆత్మఅయిన విజయసాయిరెడ్డి రాజీనామా ప్రత్యేకమైనది. జగన్‌కి మంచి జరగాలని కోరుకుంటున్నట్టు ట్వీట్ చేసిన ఆయన, జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు, అది కూడా జగన్ లండన్‌లో ఉన్న సమయంలో హ్యాండ్ ఇచ్చారు. ఇలా ముఖ్యనాయకులు బయటకు వెళ్లిపోవడం వల్ల వైఎస్ఆర్‌సిపి బలహీనపడుతుందా? ఎవరూ రాజీనామా చేసినా? పోతే పోనీ అన్నట్లుగానే వ్యవహారం ఉంది. వైఎస్ఆర్‌సిపి ఏర్పడి దాదాపు 12 ఏళ్లు కావొస్తున్నా.. ఆ పార్టీకి ఓటర్లు ఉన్నారు కానీ, సంస్థాగత నిర్మాణం సరిగా లేదు. 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత కూడా అధినేత ఏకపక్ష నిర్ణయాలను మానుకోవడం లేదు. నాయకులు రాజీనామా చేసినప్పుడు సయోధ్య చేసే ప్రయత్నాలు కూడా చేయకపోవడం దీనికి నిదర్శనం. వైఎస్ షర్మిల మొదలుకొని, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, విజయసాయి రెడ్డి లాంటి జగన్ ఆప్తులు బయటకెళ్లడం వల్ల వైఎస్ఆర్‌సిపి పనైపోయిందనుకోవడం అపోహ మాత్రమే. ఆప్తులు బయటకు వెళ్లడం వల్ల జగన్ నైతిక స్థైర్యం దెబ్బతింటుందేమోగానీ, పార్టీ దెబ్బతినే అవకాశం లేదు. ప్రాంతీయ పార్టీలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న నాయకులే ముసలం సృష్టించే ప్రయత్నం చేస్తారు. 2019లో టిడిపి ఓడగానే ఆ పార్టీ రాజ్యసభ సభ్యులు సిఎం రమేశ్, సుజనా చౌదరి, టిజి వెంకటేశ్, గరికపాటి మోహన్ రావు రాజీనామా చేసి, బిజెపిలో చేరారు. వీరు కూడా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితులుగా పేరుపొందినవారే. వీళ్లు పార్టీనుంచి వేరుపడటంవల్ల టిడిపికి కలిగిన నష్టం సున్నా. అ అటు టిడిపి, ఇటు వైఎస్ఆర్‌సిపి కేసుల్లో చిక్కుకోవడంవల్ల బిజెపి ప్రాంతీయ పార్టీల భుజం మీద తుపాకీపెట్టి కాలుస్తోంది. 2019 నుంచి 2024 మధ్య వైసిపి భుజం మీద తుపాకీ పెట్టి టిడిపిని కూల్చాలని ప్రయత్నించిన బిజెపి, ఇప్పుడు టిడిపి భుజం మీద తుపాకీ పెట్టి వైఎస్ఆర్‌సిపిని కూల్చే ప్రయత్నం చేస్తోందని చర్చించుకుంటున్నారు.కానీ, బిజెపి, టిడిపి కలిసి వైఎస్ఆర్‌సిపిని అంతం చేయడం కల్లగానే భావించాలి. మాయల ఫకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్టు? వైఎస్ఆర్‌సిపి భవిష్యత్తు కాంగ్రెస్ మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ఓటర్లంతా కాంగ్రెస్ ఓటర్లే. కాంగ్రెస్ పార్టీకి గతంలో బలంగా మద్దతిచ్చిన ఎస్‌సి మాల, ముస్లింలు, రెడ్లు, కాపులు, క్రిస్టియన్లు, బ్రాహ్మణులే? ఇప్పుడు వైఎస్ఆర్‌సిపి ప్రధాన ఓటర్లుగా ఉన్నారు. వీళ్లు ఎప్పుడూ టిడిపికి, దానితో కూటమికట్టే పార్టీలకు వ్యతిరేకంగానే ఉంటారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి అకాల మరణం, తెలంగాణ ఉద్యమం కలిసి ఆంధ్రాలో కాంగ్రెస్‌ని పాతాళంలోకి తొక్కాయి. 2014 నాటికి నోటాతో పోటీపడే స్థాయికి పరిస్థితి దిగజారింది. 2014లో నందిగామ ఎన్నికలో వైఎస్ఆర్‌సిపికి 46.9 శాతం ఓట్లు రాగా, కాంగ్రెస్‌కి 1.3 శాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నుంచి గెలిచిన టిడిపి అభ్యర్థి తంగిరాల ప్రభాకర్ రావు మరణించడంతో వెంటనే ఉప ఎన్నిక వచ్చింది. ఆ ఉప ఎన్నికలో వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో వైఎస్ఆర్‌సిపి ఓట్లు బదిలీ అయ్యి 19.5? ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2015లో తిరుపతిలో జరిగిన ఉప ఎన్నికలో కూడా వైఎస్ఆర్‌సిపి పోటీనుంచి తప్పుకోవడంతో ఆ ఓట్లన్ని కాంగ్రెస్‌కి బదిలీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పెరిగినప్పుడు మాత్రమే జగన్ ఆందోళన చెందాలి గానీ, విజయసాయిరెడ్డి లాంటి నాయకులు వెళ్లిపోయినప్పుడు కాదు. ఆర్థిక వనరులు సమకూర్చేవారు, లాబీయింగ్ చేసేవారు ఏ పార్టీకయినా అవసరమే. కానీ వాళ్లను తెర వెనుకకే పరిమితం చేయాలి తప్ప బడా లీడర్లుగా ప్రమోట్ చేయొద్దు. అధ్యక్షుడు అందర్నీ సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటున్నారు అనే భావన కలిగించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతుంది.ఏనాడు ప్రత్యేక్ష ఎన్నికల్లో గెలవని సాయి రెడ్డి వల్ల ఒక్క ఓటు కూడా రాదు. ఆయన ఒక అవినీతిపరుడు అనేది మిడిల్ క్లాస్ ప్రజల్లో ఒక అభిప్రాయంగా ఉంది. ప్రజల్లో సానుకూల ఇమేజ్ తెచ్చుకోవాలని సాయిరెడ్డి ఏనాడూ ప్రయత్నించలేదు. సాయిరెడ్డితో పాటు కొడలి నాని, అంబటి రాంబాబు, రోజా, జోగి రమేశ్ వంటి నాయకుల దిగజారుడు భాషతో పార్టీకి నష్టం జరిగింది.

# బడ్జెట్ ప్రతిపాదనలను తిరస్కరిద్దాం

## ప్రజలకు వామపక్ష పార్టీల ఉమ్మడి పిలుపు

## 14 నుంచి నిరసన కార్యక్రమాల ఆందోళనలు

అమరావతి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు దేశవ్యాపితంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చాయి. ఆలిండియా వామపక్ష పార్టీల పిలుపు మేరకు రాష్ట్రంలో కూడా ఈనెల 14 నుండి 20 వరకు నిరసనలు తెలియజేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. జిల్లా కేంద్రాలలో వీలునుబట్టి ధర్నాలు, నిరసనలు ప్రదర్శనలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు జరిపి నిరసన తెలపాలని కోరుతున్నాయి.ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయం. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాదికంటే బాగా తగ్గిపోయింది. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదు. ధరల పెరుగుదల, జిఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బ్జడెట్ విస్మరించింది. ఈ ప్రజా వ్యతిరేక బ్జడెట్‌ను వ్యతిరేకిస్తూ ఈ క్రింది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలి. వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించడాన్ని ఆపాలి. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐలను ఉపసంహరించాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను 50 శాతం పెంచాలి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలి. వృద్ధాప్యపు పెన్షన్లు, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాల కోసం కేంద్ర కేటాయింపులు పెంచాలి. ఆరోగ్య రంగ కేటాయింపులను జిడిపిలో 3శాతానికి పెంచాలి. విద్యా రంగానికి జిడిపిలో ఆరు శాతానికి కేటాయింపులు పెంచాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలి. ఎస్సి, ఎస్టీ రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులను గణనీయంగా పెంచాలి. వీటిల్లో ఐసిడిఎస్‌కు కూడా కేటాయింపులు పెరగాలి. అలాగే స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటాను పెంచాలి. రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలి. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలి. రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్‌చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఏపీ వామపక్షపార్టీల కార్యర్శులు సిపిఐ (యం) రాష్ట్ర వి. శ్రీనివాసరావు), సిపిఐ : కె. రామకృష్ణ, సిపిఐ (యంఎల్) న్యూ డెమోక్రసీ : పి. ప్రసాద్, సిపిఐ (యంఎల్ ) : జాస్తి కిశోర్ బాబు, యంసిపిఐ(యు) : కటం నాగభూషణం, సిపిఐ (యంఎల్ ) లిబరేషన్ : బి. బంగారరావు, ఎస్ యు సి ఐ (సి) : బి. ఎస్. అమర్నాథ్, ఫార్వర్డ్ బ్లాక్ :పి. వి. సుందరరామరాజు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ : జానకి రాములు సంయుక్తంగా ప్రకటనను విడుదల చేశారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య

## పాస్‌పోర్ట్ సీజ్ చేయడంతో

## అవమానంతో బలవన్మరణం

న్యూయార్క్ : న్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ తెలుగు విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే యువకుడు పై చదువుల కోసం యుఎస్ కు వెళ్లాడు. తన స్నేహితులతో కలిసి ఉంటున్న సాయికుమార్.. ఓ వైపు చదువుతూనే.. మరోవైపు న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు.అయితే, ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంతో.. చదువుల కోసం వచ్చి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న విదేశి విద్యార్థులను వెనక్కి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల ఫెడరల్ అధికారుల తనిఖీల్లో భాగంగా సాయి కుమార్ రెడ్డి పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన అతను పనిచేస్తున్న కార్యాలయంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, సాయికుమార్ ఆత్మహత్య గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదని అతని స్నేహితులు చెబుతున్నారు. సాయికుమార్ ఫోన్‌లాక్ చేసి ఉండటంతో..అతని తల్లిదండ్రులకు ఎలా సమాచారం ఇవ్వాలో తెలియక స్నేహితులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆత్మహత్య విషయాన్ని అమెరికా నుంచి తెలుగు మీడియాకు స్నేహితులు సమాచారం అందించినట్లు తెలుస్తోంది.

# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

## ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

అమరావతి : రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారథి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

## జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు

అమరావతి : సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

# వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

## హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు

విశాఖపట్నం : వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్టనర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ఎ÷-లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

# పోలీసు విచారణకు హాజరైన వర్మ

అమరావతి : వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. విచారణకు రావాలని అధికారులు పలుమార్లు నోటీసు ఇచ్చినా పోలీసుల విచారణకు డుమ్మా కొడుతూ వచ్చిన ఆర్జీవీ నేడు పోలీసుల విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో అధికారులు ఆయనను విచారిస్తున్నారు.ఖ

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు

## ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ :( పభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

## ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు : మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

హైదరాబాద్ : గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.





# సమంత చాలా దురదుష్టవంతురాలు : శోభిత

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

# లైగన్‌లో అనవసరంగా నటించా : అనన్య పాండే


రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాధ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.





# సాయి పల్లవిని డామినెట్స్ చేసిన చైతు

కథ నచ్చి అందులో తన పాత్రకు ప్రాధాన్యత ఉంటే తప్పిస్తే ఆ సినిమాకు సాయి పల్లవి గ్రీన్ సిగ్నల్ ఇవ్వదనే టాక్ ఇండస్ట్రీలో ఉంది. చాలాకాలం తర్వాత తెలుగులో నటించింది సాయి పల్లవి. నాగ చైతన్య హీరోగా నటించి తండేల్ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది. సాధారణంగా సాయి పల్లవి తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో అభిమానులను కట్టిపడేస్తోంది. స్టార్ హీరోలు సైతం ఆమె సినిమాల్లో సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్టుల మాదిరిగా కనిపిస్తారు. ఆ రకంగా సాయి పల్లవి తన డామినేషన్ చూపిస్తుంటుంది. అలాంటి సాయి పల్లవిపై తొలిసారి ఓ హీరో తన అధిపత్యాన్ని ప్రదర్శించారు. ఆ హీరో మరెవ్వరో కాదు.నాగ చైతన్య. గత మూడేళ్లుగా సరైన హిట్ లేక సతమతం అవుతున్న నాగ చైతన్య, తండేల్ మూవీతో ప్రేక్షకు ముందుకొచ్చాడు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. "అలాంటి వారికి నా జీవితంలో చోటు లేదు.. నాగ చైతన్యపై సమంత షాకింగ్ కామెంట్స్" అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. ముఖ్యంగా సెకండాఫ్‌లో నాగ చైతన్య తన నటనతో కంటతడి పెట్టించాడు.నాగ చైతన్య యాక్టింగ్ చేస్తున్నాడని ఎక్కడా కనిపించలేదు. ఇంకా చెప్పాలంటే సాయి పల్లవి స్క్రీన్ ప్రెజెన్స్‌కు నాగ చైతన్య అడ్డుకట్ట వేశాడు. చేపల వేటకు వెళ్లే యువకుడిగా, ప్రేమికుడిగా, జాలరి గ్యాంగ్‌కు లీడర్‌గా, పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా ఇలా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య మెప్పించారు. మొత్తానికి సాయి పల్లవిని డామినేట్ చేసిన హీరోగా నాగ చైతన్య నిలిచాడు..



# అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## ఇక తెరపైకి బాలకృష్ణ

# తనయుడు మోక్షజ్ఞ

నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు.



# ఆయన లేకపోతే తండేల్‌లే లేదు

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు. ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు.ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దీంతో దేవిశ్రీ అందించిన మ్యూజిక్ వేరే లెవల్‌లో ఉందని ఆయన లేకుంటే సినిమానే లేదని పలువురు పేర్కొంటున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com